
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 8, అక్టోబర్ 2024 16 పేజీలు



# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం


చింతపల్లి,7అక్టోబర్,ప్రభాతవార్త: జిల్లాలో వెనుకబడిన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడానికి రెండేళ్లలో డిండి ఇరిగేషన్ పథకాన్ని పూర్తి చేస్తామని రోడ్లు భవనాలశాఖ, సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.



2లో...

- రెండేళ్లలో ఎస్ఎల్‌బిసి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తాం
- మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తాం
- దొరల ప్రభుత్వం కాదు, ఇది ప్రజా ప్రభుత్వం
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



2 లో..

# గృహ ప్రవేశాలు ఎప్పుడో..?

**నిర్మాణాలు పూర్తయినా .. పంపిణీలో తీవ్ర జాప్యం**

**వెల్లువెత్తుతున్న ప్రశంసల పర్వం**

భువనగిరి ప్రభాతవార్త: భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం పూర్తయిన రెండు పడకల గదుల ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి, పంపిణీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో అర్హులైన పేదల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యి ఏళ్లు గడుస్తున్నా.. నిర్వహణ లేక అవి నిరుపయోగంగా మారుతున్నాయి. పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు ఏళ్ల తరబడి నుండి పంపిణీకి నోచుకోవడం లేదు. భువనగిరి పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెంలో 444 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి కూడా 19 నెలలు గడిచిపోతున్నా ఏ ఒక్క లబ్ధిదారునికి ఇంటి ప్రవేశ అనుమతి ఇవ్వకపోతుండడంతో లాటరీలో ఇల్లు దక్కించుకున్న లబ్ధిదారులు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తున్న సంబంధిత అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడం లేదు.



2 లో..

# సీఎంఆర్ డెలివరీ జీరో

- గత వానాకాలం ధాన్యానికి సెప్టెంబర్ 30 వరకు డెడ్‌లైన్
- ఇప్పటికీ 80శాతం డెలివరీ
- గడువు ముగిసిన అతి తక్కువ డెలివరీ చేసిన పలువురు మిల్లర్లు
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లయిస్ అధికారులు
- క్షేత్రస్థాయి పర్యవేక్షణ లోపంపై తీవ్ర విమర్శలు

ప్రభాతవార్త – నల్లగొండ: పౌరసరఫరాల శాఖలోని కొందరు అధికారుల సహకారంతో పలువురు రైస్ మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ధాన్యం పొంది కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను డెలివరీ చేయడం లేదు. అయినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో పరిస్థితి నెలకొంది. ఏటా వానాకాలం, యాసంగి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం సీఎంఆర్ కోసం రైస్ మిల్లులకు కెటాయిస్తున్నది. మిల్లుల నిర్వాహకులు నూర్పిడి చేసి నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంది.



2 లో..

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను వేగవంతం చేయాలి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం (56) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా ఇందులో రెవెన్యూ సంబంధించినవి (16), ఇతర శాఖలకు సంబంధించి (40) ఫిర్యాదులు ఉన్నాయి.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణికి 59 దరఖాస్తులు**

**జిల్లాకలెక్టర్, తేజస్ నందలాల్ పవార్**

ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పాల్గొన్నారు.



2 లో..

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం





మొదటి పేజి తరువాయి...

సోమవారం మాల్ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన కెసిఆర్ సొంత నియోజకవర్గం అభివృద్ధి చేశాడేతప్ప రాష్ట్రంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు.రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టితే తాము అధికారంలోకి వచ్చిననాటినుడి నెలకు 65వేల కోట్ల రూపాయల ఇంట్రెస్ట్ కడుతున్నామని తెలిపారు. కెటిఆర్,హరీష్‌రావు పిచ్చిపట్టి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.సిఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో శ్రీశైలం టన్నల్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే కెసిఆర్ వచ్చిన తరువాత తనకు పేరు వస్తుందని ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా నిలిపివేశారని ఆరోపించారు.రెండు సంవత్సరాల్లో డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి మునుగోడు ,దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.మూసి ప్రాజెక్టుకు డిపిఆర్ కేటాయించకముందే లక్షన్నర కోట్లు అవినీతి జరిగిందని కెటిఆర్,హరీష్‌రావులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆరోపించారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సేవలందించినవారికి టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు.మునుగోడు ,దేవరకొండ నియోజకవర్గాల్లో ఎక్కువగా రైతులు పత్తి పండిస్తారని పత్తి సెంటర్‌లను ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేసేవిదంగా మంత్రి కృషి చేయాలని కోరారు.మాల్ మార్కెట్ ,దేవరకొండ మార్కెట్ చైర్మన్‌లు రెండు సైతం ఓసిలకు వచ్చాయని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని మహిళలకు రిజర్వేషన్ వచ్చిన విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కష్టకాలంలో కూడా పార్టీలు మారని వారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం జరిగిందని , యువకుడైన దోంతం అలివేలు సంజీవరెడ్డిని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని బాలు నాయక్ అన్నారు.కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందని అన్నారు.మార్కెట్ పరిధిలోని పలు మండలాల పార్టీ నాయకులకు డైరెక్టర్‌లుగా అవకాశం కల్పించడం జరిగిందాన్నరు.నూతన పాలకవర్గ సభ్యులు రైతులకోసం కృషి చేయాలని ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటికి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు.నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి,వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌ను డైరెక్టర్‌లతో కలుపుకొని కమిటీకి రైతులకు వారధిగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యేలు పల్లా వెంకట్‌రెడ్డి,ఉజ్జిని యాదగిరిరావు, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, ఎంపిపి భవాని పవన్ కుమార్, ముచ్చర్ల యాదగిరి,వెంకట నరసింహారెడ్డి,ఎరుకల వెంకటయ్యగౌడ్, మాజి జెడ్పీటిసి హరినాయక్,గోవర్ధన్,సిరాజ్‌ఖాన్,నర్సి రెడ్డి,వివిద మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజి సర్పంచులు, ఎంపిటిసిలు ,కార్యకర్తలు,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశాలు ఎప్పుడో..?

మొదటి పేజి తరువాయి...







ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17199 ఇండ్లు డబల్ బెడ్ రూమ్ స్కీం కింద మంజూరయ్యాయి. వీటిలో కేవలం 6391 ఇండ్లు పూర్తయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా, ఇందులో కేవలం 880 మంది లబ్ధిదారుల మాత్రం మే ఇళ్లను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం 3620 మంజూరు అవుతే అందులో 1270 ఇండ్లు పూర్తయినట్లు సంబంధిత శాఖల అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ జిల్లాలో ఏ ఒక్క లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. అదే నల్లగొండ జిల్లాలో కేవలం 185 మందికి సూర్యాపేట జిల్లాలో 695 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. ఇండ్లను నిర్మించిన ఏండ్లు గడిచిపోతున్న పంపిణీచేయలేని దుస్థితి యాదాద్రి జిల్లాలో నెలకొంది. ఇళ్లు లేని నిరు పేదలు మాత్రం ఆశగా ఎదురు చూస్తున్నారు. పూర్తయిన ఇళ్లను సైతం పంపిణీ చేయకపోవడంతో పేదల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. భువనగిరి పట్టణంలో హైదరాబాద్ వెళ్లే మార్గంలో సింగన్నగూడెం వద్ద 444 ఇళ్లు పూర్తయ్యాయి. కాగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఏళ్లు గడిచిపోతున్నడంతో నిర్వహణ లేక అధ్వానంగా మారుతున్నాయి. రాజుల సొమ్ము రాళ్లపాలయ్యిందన్న చందనంగా భువనగిరి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాల పరిస్థితి తయారయింది. నిర్మించిన ఇళ్లను సకాలంలో పంపిణీ చేయాలంటూ కొంతమంది లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన అధికారుల్లో ఎటువంటి చలనం కనిపించడం లేదు. విసిగివేసారిన కొంతమంది లబ్ధిదారులు ఏకంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రోజుల తరబడి నిరసన కార్యక్రమాలు చేపట్టిన తమ గోస తీర్చే నాథుడే కరువయ్యారని లబ్ధిదారులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

మొదటి పేజి తరువాయి...

సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును ఎక్కువ రోజులు పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా ఖచ్చితమైన సమాధానం అర్జీ దారులకి చూపాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ విధానం ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు అందరు తమ సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకునేవిధంగా చూడాలని ఒకవేళ సిబ్బంది బయోట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయకపోతే సంబంధిత శాఖ జిల్లా అధికారినే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అలాగే సిబ్బంది అందరు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. నేటి ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 20 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి సంబందించి 7 దరఖాస్తులు, జిల్లా సంక్షేమ శాఖకి సంబందించిన 7 దరఖాస్తులు, డిఆర్‌డిఎకి సంబంధించి 5 దరఖాస్తులు, వ్యవసాయ శాఖకి సంబందించి 4 దరఖాస్తులు, ఇతర శాఖలకి సబందించి 16 దరఖాస్తులు, మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ వివి అప్పారావు, ఇంచార్జి డిపిఓ నారాయణరెడ్డి, డిఎఓ శ్రీధర్ రెడ్డి, డియంహెచ్ఓ కోటాచలం, డిటిడిఓ శంకర్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరీ జీరో

మొదటి పేజి తరువాయి...

గత వానాకాలం ధాన్యం పొందిన రైస్ మిల్లర్లు ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ డెలివరీ చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. సెప్టెంబర్ 30తో గడువు ముగిసిన్పటికి జిల్లాలో మిల్లర్లు ఇప్పటి వరకు 80శాతం సీఎంఆర్ డెలివరీ చేశారు. మిగతా 20శాతం చేయలేదు, డెలివరీ శాతం జీరో ఉన్న రైస్ మిల్లుల్లో ప్రభుత్వం కెటాయించిన గత వానాకాలం ధాన్యం నిల ్వలు అసులు ఉన్నాయా ? లేవా? అనేది చర్చనీయాంశంగా మారింది. నల్లగొండ జిల్లాలో గత ఏడాది (2023-24) రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన 3,22,754 టన్నుల్ సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం నిర్ధేశించిన గడువు గత నెల సెప్టెంబర్ 30 ముగిసినప్పటికి ఇప్పటి వరకు టార్గెట్‌లో 80శాతం అంటే 2,03,744 టన్నుల సీఎంఆర్ మాత్రమే డెలివరీ చేశారు. ఇంకా 1,015 టన్నుల సీఎంఆర్‌ను రైస్ మిల్లర్లు డెలివరీ చేయాల్సి ఉంది. సెప్టెంబర్ 30తో గడువు ముగిసిన కొని ్న మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ చేయలేదు. జీరో శాతం డెలివరీ ఉన్న ఈ మిల్లర్లపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం అనుమానాలకు తావిసు ్తన్నది. గతంలో రైస్ మిల్లు నిర్వాహకులు 2022-23 యాసంగి ధానా ్యనికి సంబంధించిన సీఎంఆర్ బకాయి ఉన్నారని టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు జరిపారు. ఇందులో సదరు ధాన్యం లేదని గుర్తించి యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేఉసి కొన్ని మిల్లులను సీజ్ చేశారు. గత వానాకాలం ధాన్యం సీఎంఆర్‌ను ఈ రైస్ మలు ్ల నుంచి డెలివరీ చేసే అవకాశం ఉందని తెలుస్తున్నది. గడువు ముగిసిన నేపథ్యంలో అధికారులు సీఎంఆర్ డెలివరీ మొదలు పెట్టని, కొద్ది శాతం డెలివరీ చేసిన రైస్ మిల్లర్లపై ఒత్తిడి తెస్తున్నట్టు ్ల తెలిసింది. ఈ క్రమంలో కొందరు రైస్ మిల్లర్లు స్పందిస్తుండగా మరికొందరు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని సమాచారం. ఈ పరిస్థితికి జిల్లాలోని పౌరసరఫరాల శాఖ, సంస్థ ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం, క్షేత్రస్థాయి అధికారుల తీరు కారణమని తెలిసింది.

## ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను

# వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి...

అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. రైతులకు ఇబ్బంది లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లాలో 23 పత్తి కొనుగోలు కేంద్రాలను ఈ నెల 15 లోగా ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం పొడవు పింజ పత్తికి 7521 రూపాయలు, మధ్యస్థ పింజ పత్తికి 7121 రూపాయలు మద్దతు ధరను ప్రకటించిందని కొనుగోలుదారులు మద్దతు ధర కన్నా తక్కువగా కొనుగోలు చేయవద్దని అన్నారు. వచ్చే సంవత్సరం నర్సరీల ద్వారా కోటి మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ రానున్న సంవత్సరంలో ఆయా శాఖల ద్వారా నాటాల్సిన మొక్కల లక్ష్యాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణలో భాగంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పహాని, ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌ల ఆధారంగా సమన్వయంతో క్రమబద్దీకరించాలని చెప్పారు. 15 రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి కనిపించాలన్నారు. పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించి చెక్కుల పంపిణీకి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వచ్చేలా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు అన్నింటిని జాప్యం లేకుండా పరిష్కరించాలని అప్పటికప్పుడే ఫిర్యాదులను పరిష్కరించి ఫిర్యాదుదారులకు తెలియజేయాలని మండలాల్లో సైతం ఇదే పద్దతిన పరిష్కరించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మహాకాళి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత





బీబీనగర్, అక్టోబర్ 7 పభాతవార్త

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మహాకాళి అవతారంలో కొలువై ఉన్న దుర్గామాత వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమంలో దాచెపల్లి సోమయ్య గుప్తా కుమారులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు, గోళి పింగల్‌రెడ్డి, ఎస్ఐ రమేష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అద్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్త, నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, కాసుల ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు పంజాల ప్రవీణ్, సామల వేణు, దొంతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు చండీ హోమం నిర్వహించారు. అనతంరం దాచెపల్లి సోమయ్యగుప్తా కుటుంబ సభ్యుల సహాకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రాంరబించారు. అదే విధంగా రాయరావుపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా ఏర్పాటు చేసిన దురా ్గమాత మండపం వద్ద శివరామరాజు దంపతుల ఆద్వర్యంలో సోమవారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్, నాయకులు, కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కెపిఆర్ నగర్‌లో మహాచండీ హోమం



చౌటుప్పల్, అక్టోబర్ 7 పభాతవార్త

దేవి నవరాత్రోత్సవాల ఫలితాలను ప్రతి ఒక్కరికి కలగాలని పలువురు కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో గల కళ్లెం పెంటారెడ్డి కాలనీ అసోసియేషన్ ఆద్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన ప్రధమ దేవి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో సోమవారం దుర్గామాత మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ప్రాతకాలంలో మండపం ముందు మహా చండీ హోమంను అర్చకులు బ్రహ్మచారి, రాముల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి-రజిత, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి -నాగలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్-వాణి, కాలనీ వాసులు బొక్క యాదిరెడ్డి-రామనర్సమ్మ, వెలిగ రాజిరెడ్డి-మమత దంపతులు హోమం నిర్వహించారు. వేడుకల్లో దర్శనపు యాదయ్య, అవిశెట్టి లింగస్వామి, బొంగు వెంకటేశం, బొక్క విక్రమ్‌రెడ్డి, బొంగు ప్రసాద్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సింగిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్‌రెడ్డి, యాస శివకుమార్‌రెడ్డి, యాస మణిదీప్‌రెడ్డి, వెల్గ వరుణ్‌రెడ్డి, గంగారెడ్డి శ్రీవల్లిరెడ్డి, వెలిగ సౌమ్య, స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కుక్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 7 పభాతవార్త

సంస్థాన్‌నారాయణపురంలోని కెజివిబి పాఠశాలలో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, మోడల్ స్కూల్‌లో గర్ల్స్ హాస్టల్‌లో కేర్ టేకర్, అసిస్టెంట్ కుక్‌ల పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రతిపాధికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఇఓ గోళి శ్రీనివాస్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో కేర్ టేకర్‌గా దరఖాస్తు చేసుకునే వారు కనీసం డిగ్రీ, బిఇడి, లేదా డిఈడి కలిగి ఉండి 25 నుంచి 40 ఏళ్ల వయస్సు మధ్య గల వారై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఐదు సం.రాలు మినహింపు ఉంటుందన్నారు. అసిస్టెంట్ కుక్, కెజిబివిలో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం మండల విద్యాధికారి కార్యాలయాన్ని సంప్రదించి తెలుసుకోవాలని కోరారు.

## ఏక కాలంలో రైతుల రూ.2 లక్షల రుణాలను మాఫీ చేయాలి

**చౌటుప్పల్, అక్టోబర్ 7 పభాతవార్త**



వ్యవసాయ సాగు కోసం రైతులు తీసుకున్న రూ.2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా ఏక కాలంలో మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు క్రిష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వుం గొప్పగా చెప్పుకుంటున్న రూ.2 లక్షల రుణ మాణీ కనీసం 50 శాతం మంది రైతులకు కూడా లాభం చేకూరలేదన్నారు. మాఫీ అయిన రుణాలను కూడా బ్యాంకులు జమ చేసుకున్నాయే తప్పా రైతులకు ఇవ్వడం లేదన్నారు. రైతు బంధు, రైతు బరోసాలను అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం పాటుపడాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో రైతుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.

## ఆర్యవైశ్య సంగం ఆద్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్, అక్టోబర్ 7 పభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దుర్గామాత మహాచండీ దేవి అవతారంలో దర్శనమిచ్చింది. సంకల్ప శుద్దితో అమ్మవారి నవరాత్రులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే ప్రతి ఒక్కరికీ అమ్మవారి ఆశిస్సులు ఉంటాయన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంను ఆయన ప్రారంభించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, అధ్యక్షులు కాంశెట్టి చంద్రశేఖర్, మంచికంటి భాస్కర్‌గుప్తా, పాలడుగు వెంకన్న, కామిశెట్టి భాస్కర్, దాచెపల్లి శ్రీనివాస్, సోమవరపు సత్తయ్యగుప్తా, బొబ్బిళ్ల మురళి, శ్రీనివాస్, టి.శ్రీనివాస్, చెరుకు అశోక్, ఉప్పల కృష్ణ, నీళ్ల రమేష్‌గుప్తా, గట్టు ప్రభాకర్, గట్టు రఘురాములు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

బీబీనగర్, అక్టోబర్ 7 పభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా బిచ్కుందకు చెందిన జీరిగే సునిల్‌కుమార్(34) గత పదిహేను సం.రాలుగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో అద్దెకు ఇంటిని తీసుకుని నివాసం ఉంటు మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డికి చెందిన కోళ్ల ఫారంలో కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. గత కొద్ది రోజులుగా కుటుంబ సమస్యలతో బాదపడుతూ ఆదివారం రాత్రి సమయంలో తన అద్దె ఇంట్లో చీరతో ఫ్యాక్‌కు ఉరి వేసుకని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరుడు జీరిగె సంజీవ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాల పట్టివేత

చౌటుప్పల్, అక్టోబర్ 7 పభాతవార్త

చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ శివారులో సోమవారం అక్రమంగా రవాణా ఆవుల లారీని ఎస్ఐ యాదవరెడ్డి పట్టుకున్నారు. విశాకట్నం జిల్లా నక్కపల్లి మండలం దేవవరం గ్రామంకు చెందిన బత్తుల గోపి కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ వద్ద బొలెరో, అశోకా లీలాలండ్ రెండు వాహనాల్లో 14 ఆవులు, 4 కోడెలను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ మేరకు వాహనాలను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఊరెళ్లే ప్రజానీకం అప్రమత్తంగా ఉండండి : ఎస్ఐ రమేష్

బీబీనగర్, అక్టోబర్ 7 పభాతవార్త





పండగ వేళ ఇళ్లకు తాలాలు వేసి సొంత ఊళ్లకు వెళ్తున్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్ఐ రమేష్ సూచించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దసరా సెలవులకు సొంత ఊళ్లకు వెల్లే వారు తమ తమ ఇండ్లల్లో విలువైన వస్తువులు, నగదు పెట్టకూడదన్నారు. ఇదే అదునుగా చేసుకుని గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి దూరి చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వారి వివరాలను వెంటనే తమకు తెలియపర్చాలన్నారు.

## చేపల వేటకు వెళ్ళి తిరిగిరాని లోకాలకు..

నార్కట్‌పల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తుల వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్ళగా గ్రామానికి చెందిన పెద్ద సైదులు మృతి పట్ల సంతాపం తెలుపుతూ గ్రామ యువనేత బింగి మహేశ్ యాదవ్ వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదే విధంగా ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన బొడిగె శివ చరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార ్యరకమంలో మాజి సర్పంచ్ బింగి కొండయ్య, చింత శివ శంకర్, స్టాలిన్, సునీల్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన




నడిగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నందు ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయంపై వృత్తి నైపుణ్య శిక్షణాలో 5వ రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం సిరిపురంన రగామం, నడిగూడెం మండలంలో సమీకృత ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత సందర్శన నిర్వహించినట్లు కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త డి.నరేష్, ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1.5 ఎకరంలో ప్రకృతి పద్ధతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు, గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచవచ్చని రైతులకు వివరించారు. తరువాత కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ పాల్గొని, జీవామృతం, ఘన జీవామృతం, వేస్ట్ డీకంపోజర్, వర్మి కంపోస్ట్ తయారు చేసుకొని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోని భూసార పెంచుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ప్రకృతి పద్ధతిలో వివిధ రకాల కషాయలు ద్వారా వివిధ రకాల చీడపీడలని నివారించవచ్చని వివరించారు. ఈ క్షేత్రంలో చేసే ప్రకృతి పద్ధతులను అభ్యుదయ ప్రకృతి రైతు వి.శేషుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే గడ్డిపల్లి, శాస్త్రవేత్తలు డి.నరేష్, ఏ.కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారిని కే.రేణుక, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎం.గోపయ్య, రైతులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వీరయ్య, 45 మంది రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

మునగాల ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మునగాల మండల పరిధిలోని నారాయణగూడెంలో కనకదుర్గమ్మ నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పండుగలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఎలాంటి పార్టీ విభేదాలు వర్గ పోర్లు తావివ్వకుండా చూడాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సిఐ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జమ్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి రోశయ్య, బీసీ యువజన సంఘం నాయకులు గడ్డం లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోటిరెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం

నడిగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

మండలంలోని దేవి నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. సోమవారం దుర్గామాత శ్రీ మహా చండీ మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. నడిగూడెం, బృందావనపురం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, సిరిపురం తదితర గ్రామాలలో వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. పూజారులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్ధ ప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు కాలిపోయిన ఫ్యాన్లు

నడిగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షానికి రామాపురం గ్రామంలో సింగిరెడ్డి శేఖర్ రెడ్డి నివాస గృమం ప్రహరీ గోడ ప్రక్కన గల 11 కేవీ లైన్, ఎల్టీలు గల స్తంభంపై పిడుగు పడి 15, సిలింగ్ ఫ్యాన్‌లు, సిటి కేబుల్‌కు సంబంధించిన షటాప్ బాక్స్‌లు, కేవీ లైన్ ఇన్సేటర్స్ కాలిపోయాయి. విద్యుత్ అధికారులకు గ్రామ ప్రజలు ఊరి, ఇండ్ల మధ్యగా పోతున్న కేవీ లైన్ మార్చమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోలేదు. ఇప్పటికైనా మార్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం మరియానంద స్కూల్ ప్రహరీ పక్కన రహదారి వెంట పట్టాలతో ఉన్న గుడారంలో నివసిస్తున్న ఆవుల కిష్టయ్య వీరమ్మ నిరుపేద దంపతులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.2200ల విలువైన బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి ఎస్‌కె.యూసుప్, సభ్యులు చిత్రం విశ్వనాద్, చిలకరాజు శ్రీను, కోఆర్డినేటర్ సత్యనారాయణ, లూకాస్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలుపై సమీక్ష సమావేశం

మునగాల ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వ్యవసాయ శాఖ సొసైటీల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.. దాన్ని కొనుగోలు కేంద్రం విషయంలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందస్తు ప్రణాళికంగా సిద్ధం కావాలన్నారు. తొలుత వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామాల పరిధిలో మన్యం కొనుగోలు ఎంత మేరకు జరుగుతుందో చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏఈవోలు నాగు భవాని, రమ్య, తేజ, ఉషశ్రీ, పీఏసిఎస్ బసవయ్య, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ప్రతినెల రూ.1500 సహాకారం

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త** మున్సిపాల్టీ పరిదిలోని 14వ వార్డులో నివాసం ఉంటున్న పేద కుటుంబం బైరం వెంకన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, 14వవార్డు ఇంచార్జ కోలపూడి యోహాన్ ద్వారా తెలుసుకొని వారికి హుజూర్‌నగర్ ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ సహకారంతో నెలకు రూ.1500లు అందిస్తున్నట్లు హుజూర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ పాలెల్లి నరేష్ తెలిపారు. ఈనెల మొత్తాన్ని రూ.1500లు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్, కోలపూడి ప్రవీణ్, కోలపూడి కాంతయ్య, సాధనాల సాహుల్, షేక్ గౌస్, కుడితొట్టి నిఖిల్, కోలపూడి విక్రమ్, దార సందీప్, మువ్వ బాబు, అబ్రహాం, మట్టపల్లి, మంగమ్మ, కుడితొట్టి కమల, అనసూయ, దారా పుష్ప, వెంకమ్మ, మదారాబి, అనంతు సీతలు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



## వరద బాధితులకు పిఏసిఎస్‌ల చేయూత

కోదాడ ప్రభాతవార్త:



వరద బాధితులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు అండగా నిలిచాయి. కోదాడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి సహకార సంఘం వరద బాధితుల కోసం రూ.10వేలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని సోమవారం స్థానిక శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెత్తి చేతుల మీదుగా డీసీసీబీ అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సోమయ్య, పీఎసిఎస్‌ల చైర్మన్లు నల్లగాల శ్రీనివాసరావు, ఒరిగంటి శ్రీనివాసరెడ్డి, నంబూరు సూర్యం, బజ్జూరి రవీందర్ రెడ్డి, కొత్త రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు


కోదాడ ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ గుట్టలు కొంతమంది వ్యక్తులు జెసిబిల సహాయంతో ఆక్రమణలు చేస్తుండడంతో పశువులను మేపుకోవడానికి ఎంతగానో ఉపయోగపడే గుట్టలను తమ స్వార్ధం కోసం ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఆక్రమణకు గురైన ప్రదేశాన్ని పరిశీలించి అక్రమణలకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## మునగాలలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని గ్రీవెన్స్ డేలో తహసిల్దార్ గ్రామ ప్రత్యేక అధికారి ఆంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత కొన్ని నెలల వీధిలైట్లు వెలగక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ ఉండటంతో చీకట్లో ప్రజల మీదకు ఎగబడుతు కరుస్తూ ఉన్నాయి. మరో రెండు మూడు రోజుల్లో గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ జాతర ఉన్నందున ప్రభ బండ్లు, అమ్మవారు ఇంటింటికి వచ్చి పసుపు, కుంకుమలు స్వీకరించే కార్యక్రమం ఉన్నట్లు చెప్పారు. దసరా, దీపావళి పండుగలు ఉన్నందున తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

## ఘనంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు


నార్కట్‌పల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవ మహోత్సవాలను గ్రామస్థులు మరియు భవానీ మాలాధరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.కొత్త ఊరిలోని దుర్గాదేవి ఆలయం వద్ద మరియు పాత ఊరిలో దుర్గా మండపం వద్ద ప్రతి రోజు ఒక్కొక్క రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని గ్రామంలోని భక్తులు ఎంతో కోలాహలంగా జరుపుకుంటే గ్రామమంతా భక్తి సంద్రంలా మారింది.సోమవారం మహాచండి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధిలో అర్చక గురుస్వామి భిష్మచారి మరియు పవన్ కుమారాచార్యుల వేద మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి పంచామృతాభిషేకములు, అలంకరణ, చండీ హోమం ఎంతో వేడుకగా నిర్వహించారు.అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తుల గ్రామస్తులు పాల్గొని తమ భజనలతో అమ్మవారిని స్థుతించారు.కార్యక్రమంలో మాజి ఉపసర్పంచ్ యాట సైదులు, దార యాదయ్య, యాట శ్రీను అంజలి, శ్వేత, గుత్తా యాట్టరెడ్డి, గుత్తా కృష్ణారెడ్డి అవనిజ, రాజు, ప్రవీన్, నరేష్, గంగాధర్ మరియు పెద్దఎత్తున గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని మాత విగ్రహాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని శివాజీనగర్, రవీంద్రనగర్, పాతబస్తీ, నెహ్రూగంజిలో ఏర్పాటు చేసిన దుర్గాభవాని మాత విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు ఎంతో నిష్టతో నిబద్ధతతో, భక్తిత దుర్గా నవరాత్రి ఉత్సవాలను ఆచరిస్తారని వారికి ప్రజలందరికి కూడా అమ్మవారు తమ చల్లని చూపులతో ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెరుగు గోపి, పట్టణ కార్యదర్శి కాసం శేఖర్, తల్లం గిరి, అవినాష్, రమేష్, మాతంగి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని గుండ్లపల్లి పరిధిలో ఉన్న నల్ల చెరువులో ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం కుళ్ళిపోయిన స్థితిలో లభించింది. శవంను నీటి నుంచి బయటకు తీసి చూడగా మగ వ్యక్తి శవం యొక్క వయసు సుమారు 40-45 సంవత్సరాలు ఉంటుందని, ముఖం ఉబ్బిపోయిన స్థితిలో ఉండి గుర్తుపట్టలేనంతగా ఉన్నదని, ఒంటిపై కేవలం నలుపు రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉందని, ఎడమ చేతిపై ఎమ్మెల్యే అనే పచ్చబొట్టు ఉన్నదని, అలాగే రెండు చెవులకు రింగ్స్ ఉన్నట్టుగా సీఐ రమేష్ తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చేరిలో పెట్టి ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టు తెలిపారు.



## పరిశుభ్రతతోనే అతిసార నియంత్రణ

- ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
- పారిశుద్ధ్యం లోపం లేకుండా పంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచన



**చింతలపాలెం అక్టోబర్ 7 ప్రభాతవార్త** అతిసార నియ ంత్రణ(డయేరియా)లో పరిసరాల పరిశుభ్రత, శారీరక, వ్యక్తిగత పరిశు భ్రతలే ప్రదానమని డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌వో నిరంజన్ అన్నారు. డయేరియా ప్రబలుతున్న నేపద్యంలో మండలకేంద్రంలో రెండవరోజు ప్రభుత్వ వైద్యులు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డయేరియా ప్రబలుతున్న నేపధ్యంలో గ్రామంలో ఎక్కడ పారిశుధ్యం లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ ్బందిని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలకు, స్టాఫ్ డయేరియా సీజనల్ వ్యాధులపై పలు సూచనలు చేశారు. 5 సంవత్సరాలోపు చిన్నారులకు డయేరియా లక్షణాలు, చికిత్స, ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల ప్రాదాన్యత, వినియోగంపై డిప్యూటి డిఎంహెచ్‌వో వివరించారు. ఎప్పటికప్ప ుడు గ్రామంలోని వీధుల్లో, డ్రైనేజీలలో బ్లీచింగ్ చల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయితీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ ఆఫీసర్ సచిన్, సిహెచ్‌వో వినోద్, సబ్ యూనిట్ ఆఫీసర్ సముద్రాల సూరి, డిపిఎంవో అమర్, ఎంఎల్‌హెచ్‌పిలు అఖిల, విజయ, ఏఎన్ఎంలు నాగ కల్యాణి, హెల్త్ అసిస్టెంట్స్ బి.రాములు, ఎన్.వెంకటేశ్వర్లు, సైదులు, సునీత, సువర్ణకుమారి, రమణ, విజయలక్ష్మి, స్వరూప, గాయత్రి, ఆశ కార్యకర్త లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 2 లీటర్ల లిక్కర్ స్వాధీనం, కేసు నమోదు

చింతలపాలెం అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండలపరిధిలోని ఎర్రగుంట తండాలో 2 లీటర్ల లిక్కర్ సోమవారం పట్టుబడినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు దరావత్ శాంతి ఇంటి వద్ద తనిఖీ చేయగా 2 లీటర్ల ఐడి లిక్కర్‌ని స్వాధీనం చేసుకొని దరావత్ శాంతిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రాణాంతకనమైన నాటు సారా తాగడం వలన మనుషులు ఆరోగ్యాలు క్షీణిస్తాయని, అక్రమ గుడుంబా అమ్మితే కఠిన చర ్యలు తప్పవని



హెచ్చరించారు.

## పల్లెపహాడ్‌లో ఘనంగా



## దుర్గామాత పూజలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్వయుజ శుద్ధ చవితి రోజున శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకారంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు

## కరపత్రాల ఆవిష్కరణ

**గుండాల ప్రభాతవార్త:** మండలంలోని సుద్దాల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, కవి గాయకులు సుద్దాల హనుమంతు స్మారక స్థూపం వద్ద సుద్దాల హనుమంతు - జానకమ్మల జాతీయ పురస్కారం పురస్కరించుకొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంవత్సరం ప్రముఖ గాయకులైన నాగన్నకు ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామస్తులు ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ సంస్కృతిక సారధి మందుల కృష్ణ, మాపల్లె శంకర్, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, పరకాల అజయ్, బోనాల నరేందర్, పాక ఉపేందర్, కోలా ఐలయ్య, గడ్డమీదిసోమయ్య, మిర్యాల ఐలయ్య, గడ్డమీది పరశురాములు, గడ్డమీది బాలరాములు, పులకంటి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** కుటుంబ సర్వే డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని జంగంపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాల పేర్లు నమోదు చేయాలని సూచించారు. డేటాలో నమోదుకానీ కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయాలన్నారు. డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ కోసం సర్వేను పకడ్బందీగా పక్క కార్యచరణతో కుటుంబ సభ్యుల వివరాల నమోదుతో ఎలాంటి పొరపాట్లతావు లేకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నవీన్ కుమార్, మండల పంచాయతీ అధికారి సలీం పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కులు అందజేత

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ఖాతా కలిగి ఉండి ఇటీవల కాలంలో మరణించిన కప్పర వెంకటయ్య, మహేశ్వరం దత్తు కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులను బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఎలె హరి శంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కొండమడుగు ఎల్ల స్వామి, మక్తాల నరసింహ గౌడ్, బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ రాచకొండడ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:



ఢిల్లీలో విద్యుత్, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. కేంద్ర మంత్రి కలిసిన వారిలో ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి తదితరులు ఉన్నారు. నది ప్రక్షాళన, అభివృద్ధి, మున్సిపల్, జీహెచ్ఎంసీ సమస్యలపై ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కట్టర్‌తో ప్రత్యేకంగా చర్చించారు.

# ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన యశ్వంత్‌సాయి

*చండూరు రూరల్,7అక్టోబర్,ప్రభాతవార్త:*

చండూరు మండలం నెర్మట గ్రామానికి చెందిన నాగిళ్ల యశ్వంత్ సాయి సోమవారం వెలువడిన నీట్ ఫలితాల్లో 307743 ర్యాంకు సాధించి సత్తాచాటాడు.కరీంనగర్‌లోని ప్రతిమ కాలేజ్ఆఫ్ సైన్స్‌లో సీటు సాధించాడు.సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించిన యశ్వంత్ సాయి అనేక సవాళ్లు దాటుకుని అత్యంత ప్రతిష్టాత్మక ఫాతిమా కళాశాలలో సీటు సాధించి తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడు.ప్రజ్ఞాపాటవాలు ఎవరిసొత్తు కాదని, కృషితో ఎలాంటి లక్ష్యాన్నయినా సాధించవచ్చని నిరూపించాడని యశ్వంత్ సాయిలాంటి టాలెంట్ ఉన్న వారికి , వారి తల్లిండ్రులకు అత్యంత



సంతోషాన్ని సంతృప్తిని ఇస్తుందని యశ్వంత్ తల్లిదండ్రులు అన్నారు.వైద్య రంగంలో భవిస్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. యశ్వంత్ సాయి విద్యాభ్యాసం మొదటి రెండు సంవత్సరాలు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం చండూరు,3 నుండి 8 వరకు గీతా విద్యాలయం చండూరులో, 9,10 తరగతులు మర్రిగూడ మోడల్ స్కూల్లో,ఇంటర్ గురుకుల పాఠశాల తుంగతుర్తిలో పూర్తి చేశారు. ఎంబిబిఎస్ సీట్ సాధించినండదకు గాను నెర్మట గ్రామంలో పలువురు బాణాల నర్సింహారెడ్డి, బుర్కల శ్రీనివాస్, జెర్రిపోతుల ధనుంజయ, నారపాక అంజనేలు, నారపాక నవీన్‌తోపాటు పలువురు అభినందించారు.

# నక్షబాట,శివాలయం భూములను కాపాడాలని కలెక్టర్‌కు వినతి

*చండూరు రూరల్,7అక్టోబర్,ప్రభాతవార్త:*

చండూరు మండలంలో చామలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 249లో గల నక్షబాట మరియు పురాతన శివాలయంకు సంబందించిన భూములను గ్రామానికి చెందిన కట్టెకోల రామేశ్వర్‌రావు అనే వ్యక్తి ఆక్రమించి నక్షబాటకు అడ్డంగా గోడ నిర్మాణం చేసి గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు.కాగా గతంలో 2016లో ఇలాగే నక్ష బాటకుఅడ్డంగా గోడ నిర్మిస్తే అప్పట్లో గ్రామస్తులు అందరూ కలిసి దానిని కూల్చివేసినట్లు తెలిపారు.ఈ విషయంలో సదరు వ్యక్తి 16 మందిపై కేసు వేశాడని,మళ్లి ఇప్పుడు తిరిగి నక్ష బాటకు అడ్డంగా గోడ నిర్మాణం చేస్తున్నట్లు,అంతేకాకుండా పురాతన కాలంనుండి ఉన్న శివాలయంకు సంబందించించి భూములను సైతం ఆక్రమించి అమ్ముకోవాలని



చూస్తున్నాడని ఆయన బారినుండి నక్షబాట ,శివాలయం భూములను కాపాడాలని చామలపల్లి గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి విన్నవించారు.




# ప్రజావాణిలో ధరఖాస్తులు నిల్

*మర్రిగూడ,7అక్టోబర్,ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ,వారి సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రారంభంలో ప్రజల నుండి భూ,రెవెన్యూ,ధరణి,తదితర సమస్యలతోపాటు గ్రామాల్లో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారానికై ధరఖాస్తులు వెల్లు వెత్తాయి. సంబందిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలనుండి ధరఖాస్తులు ఏమీ రాలేదని మర్రిగూడ ఎంపిడివో జిసి మున్నయ్య తెలిపారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

..అమ్మఫౌండేషన్

**చండూరు,7అక్టోబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలో ఓ గ్రామానికి చెందిన పదేళ్ల లోపు బాలికపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఉమెన్స్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ చైర్మన్ బరిగెల ఉమా శ్రీనివాస్ అధికారులను డిమాండ్ చేశారు.పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా చిన్నారులపై రోజురోజుకు లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నప్పటికీ నిందితులపై చట్టపరమైన కఠిన శిక్షలు వేయకపోవడంతో ఇలాంటి సంఘటనలు రోజురోజుకు మితిమీరుతున్నాయన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీ ఏర్పాటు

*చండూరు రూరల్,7అక్టోబర్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం చండూరు మండలంలో గల తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారము ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కమిటీ నియమించారు.కమిటీలో అన్ని వయసుల వారిని అందులో ఐదుగురు మహిళలతో కలిసి మొత్తం 15మందితో కమిటీని నియమించారు.ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామంలో బెల్టుషాపులు,గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వాడకుండా ,అమ్మకుండా కమిటీ సభ్యులు గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు,,శిర్థపల్లి మాజి ఎంపిటతిసి పోలు వెంకట్‌రెడ్డి, గుండ్లపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు,గొల్లగూడెం మాల్ సర్పంచ్ సాపిడి రాములు,జక్కలి శ్రీను, మాజి ఎంపిటిసి ఇరిగి రాజ్,గ్రామశాఖ అధ్యక్షుడు సైదులు,కాంగ్రెస్ నేతలు జాన్‌రెడ్డి, మాధవరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు జరిపించాలి

..కాసాల

**చండూరు,7అక్టోబర్,ప్రభాతవార్త:** చండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంద్వారా ప్రజలనుండి తీసుకున్న ధరఖాస్తులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు. ధరఖాస్తుల పరిష్కారానికి కాలయాపన



జరుగుతున్న దృష్ట్యా శాఖ పరమైన చర్యలు తీసుకొని ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు జరిపించాలని,నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో రామిరెడ్డికి ఈ మేరకు సోమవారం అందించిన లేఖలో కాసాల పేర్కొన్నారు.

# దేవరకొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా పెద్దిశెట్టి సుధాకర్

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా జమున మాధవరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా పెద్దిశెట్టి సుధాకర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు దేవరకొండలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బీసీ కోటాలో అవకాశం ఇచ్చిన తన ఎన్నికకు సహకరించి ఎమ్మెల్యే బాలునాయక్, చైర్మన్ జమున మాధవరెడ్డి, ఇతర రాష్ట్ర స్తాయి, జిల్లా స్థాయి నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని దాన్ని గుర్తించి పార్టీ నతకు మార్కెట్ డైరెక్టర్‌గా అవకాశమిచ్చిందని తెలిపారు. నాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, పదవికి పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు. కొండమల్లేపల్లి మండలానికి చెందిన కా ంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్‌కి శుభకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో వడ్డె ఒబన్న వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ నాయకులు సూర ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీకతీతంగా వడ్డెర సంఘం సభ్యులు పాల్గొని జోహార్లు పలికారు.అనంతరం నూతనంగా బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన సిరిపంగి దిలీప్ కుమార్ మరియు జిల్లా కోశాధికారిగా ఎన్నికైన మేడి వాసుదేవ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు మరియు వడ్డెర కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



# కొడుకుకి ఉరేసి తల్లి సూసైడ్

**భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :**

ఓ తల్లి కన్న కొడుకుకి ఉరేసి తాను బలవన్మరణానికి పాల్పడిన ఘటన భూదాన్ పోచంపల్లి మండలంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దరావులపల్లికి చెందిన జడల సోనీ( 32)కొడుకు రియాన్(5) కు ఇంట్లో ఉరేసి తాను సూసైడ్ చేసుకుంది. మానసిక ఆందోళనతో



ఆమె ఈఘటనకు పాల్పడినట్లు కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాలను భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# ఘనంగా మహాచండి యాగం

పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు.భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పరిపరి విధాలుగా సేవించి తరిస్తున్నారు.భవాని మాల ధారణ చేసిన భక్తులు నిష్ఠతో అమ్మవారిని కొలుచుకుంటూ భజనలు, గానాలతో స్థుతిస్తున్నారు.ఉత్సవాలలో బాగంగా గ్రామంలోని 13వ వార్డులో నెలకొల్పబడిన కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో సోమవారం మహాచండి అలంకారంలో శోభాయామానంగా విరాజిల్లిన అమ్మవారి సన్నిధిలో అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ, శ్రీకాంత్ శర్మల ఆధ్వర్యంలో మహాచండి యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు.పూజాది హోమ కార్యక్రమాలలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు, హోమంలో పాల్గొన్న దంపతులు, గ్రామస్థులు, భవానీ మాలాధరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలి





## : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన దర్నా కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రెండు లక్షల ఋణమాఫీ పథకాన్ని ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికి వర్తింప జేయాలని, రైతుల పండించిన అన్ని రకాల పంటలకు రూ. 500 బోనస్‌ను ఇవ్వాలని అన్నారు. రైతులందరికి రైతుభరోసా నిధులను వెంటనే వారి ఖాతాల్లో వెయాలని, నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వంలో ట్రయల్ రన్ పూర్తి చేసిన బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును మోటార్లు ఆన్‌చేసి ప్రాజెక్టును వెంటనే నింపి రైతుల పంట పొలాలకు నీరు ఇవ్వాలని అన్నారు. ముఖ్య మంత్రి, మంత్రులు పాలన చేతకాక రోజుకో విధంగా ఏదో ఒక సమస్యను సృష్టించి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు. విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని లేని పక్షంలో పార్టీ అధినాయకత్వం సూచన మేరకు మరింత ఉధృతంగా ధర్నా కార్య క్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కొలను సునీత వెంక టేష్, సుంకరి ధనలక్ష్మి యాదగిరి, చిట్యాల మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, రైతు విభాగం మండల అధ్యక్షుడు మర్ల రాంరెడ్డి, కార్మిక విభాగం మండల అధ్యక్షులు కొలను సతీష్, చిట్యాల వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటా

*చిట్యాల, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

దసరా పండుగను పురస్కరించుకొని చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న 20 మంది మున్సిపల్ కార్మికులను తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బిజెపి నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్‌గౌడ్ దసరా కానుకగా మున్సిపల్ కార్మికులకు రూ. 10వేలు అందజేశారు. ఎల్లవేలల కార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో అనేక సందర్భాలలో కార్మికులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించినట్లు గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో జడల నరసింహ యాదవ్, మేడి యాదయ్య, పాల లక్ష్మయ్య, పోకల ముత్తయ్య, మేడి శేఖర్, జడల



నరసింహా, రుద్రవరం నరసింహా, జిట్ట దుర్గేష్, జిట్టనగేష్, రుద్రవరం మల్లేష్, పాలశంకర్, పాల స్వామి, పన్నాల నాగిరెడ్డి, బొడ్డుపాండు, నల్ల శంకర్, మీసాల కిషన్, బాకీ శ్రీను, పోలే సైదులు, ఏర్పుల సైదులు, జిట్ట శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని వినతి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 07,ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ పెట్రోల్ బంక్ పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వెంటనేపూర్తి చేసి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరుతూ సోమవారం పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ఆ సంఘం డైరక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, గంగాపురం భాస్కర్‌గౌడ్, ఏదుళ్ల అజిత్‌రెడ్డి, సీఈవో బొంతల రాజిరెడ్డిలు హైదరాబాద్‌లోని ఇండియన్ అయిల్ భవనంలో మేనేజర్ రమాను మర్యాదపూర్వకంగా కలిసి సంబందిత ఎన్‌ఓసి పత్రాలను అందజేసి విన్నవించారు. ఈ మేరకు సానకూలంగా స్పందించిన మేనేజర్ త్వరలోనే పెట్రోల్‌బంక్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రావుల మధుసూధన్

*చిట్యాల రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*



ౘజాతీయ బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శిగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రావుల మదుసూధన్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యా లయంలో తెలంగాణ బిసి యువజన సంఘం అధ్యక్షుడు గిల్లపల్లి అంజితో కలిసి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ జిల్లాలోని యువకుల సమస్యలను తెలుసు కుంటూ, పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అందజేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

**రామన్నపేట, అక్టోబరు7 ప్రభాతవార్త** మండలంలోని నీర్నెంల గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం హనుమాన్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులు, సోషల్‌మీడియా ఇంచార్జ్‌గా ఆవుల సాయికుమార్‌ను ఎన్నికయ్యారు. ఉపాద్యక్షులుగా దాసరి శ్రవణ్, కార్యదర్శి చిప్పలపల్లి జితేందర్, సహాయ కార్యదర్శి కన్నెబోయిన ఉపెందర్, ఆవుల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా నాగటి మత్స్యగిరి, చరణ్, మునుగోటి రాజు, ఉదయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అనంతరం దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ బాద్యులు మాట్లాడుతూ సమాజంలో యువత చెడుమార్గంలో వెళ్ళకుండా భక్తి శ్రద్దలను అలవర్చుకుని శాంతిమార్గాన్ని అనుసరించి నడవాలని, సంఘం బలోపేతానికి కృషి చేయడమే కాకుండా సామాజికసేవలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ






# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మొగులయ్య

*నకిరేకల్ 07 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో 220, 221 బూతులలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇన్‌చార్జి నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్‌రెడ్డి, జిల్లా నాయకులు గర్రె మురళి, కొండేటి శ్రీను, టౌన్ ప్రధాన కార్యదర్శి పందాల సైదులు, యానాల శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ గోపి, చిన్నగోని రాములు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేత

*కేతేపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*



ప్రజాపాలనలో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయవలసిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. మంత్రి సంబంధిత మినిష్టర్ దృష్టికి తీసుకెళ్ళి హెల్త్ మినిస్టర్‌తో మాట్లాడి నోటిఫికేషన్ వచ్చే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# శ్రీ మహాచండీ దేవిగా దుర్గమ్మ దర్శనం



**చిట్యాల, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో అమ్మవారు శ్రీ మహాచండీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ అసిస్టెంట్ ఇంజనీర్ రాజయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు వాసుదేవ శర్మ, డైరక్టర్లు బుద్ద విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేషం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహాయ అర్చకులు గోవిందు మిశ్రా, శుభం మిశ్రా తదితరులున్నారు.

# శ్రీమహాచండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



**శ్రీమహాచండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత**

ప్రభాతవార్త, సూర్యాపేట :

దేశి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 5రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సోమవారము శ్రీ సంతో షిమాత అమ్మవారు శ్రీ మహా చండిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ చండిదేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీచక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజలు నిర్వహించారు. సామూహిక లలితా సహస్ర నామ పారాయణంతోపాటు చండీ హోమం, రుద్ర హోమం, బ్రాహ్మణ ము తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, నరేంద్రుని విద్యాసాగర్‌రావు, కొత్త మల్లికార్జున్, బ్రాహ్మండ్లపల్లి దేవి దత్తు, దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, మహంకాళి ఉపేందర్, కక్కిరేణి పద్మ, వాసా కృష్ణ, నూక రవిశంకర్, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, శ్రీ చండి దేవి అలంకరణ భక్తులు సోమ ధనుంజయ్, నూనె యుగంధర్ సోమ విద్యాసాగర్, ఒరుగంటి కనకరత్నం, ఒరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలి




తుంగతుర్తి 07 ప్రభాతవార్త

ఈ నెల 11వ తేదిన తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం విద్యా, వైద్యా, రవాణా రంగాలలో ఇలా అన్ని వెనకబాటుకి గురైందని ఎన్ని ప్రభుత్వాలు మారిన తుంగతుర్తి తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిందని దానిని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ తుంగతుర్తి మండలంలో ప్రభుత్వ భూమి లేదు అనే సాకుతో తొండ, తిరుమలగిరిలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో 365 జాతీయ రహదారికి ఆనుకోని 20 నుండి 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ విషయంపై తమరు జోక్యం చేసుకోని తుంగతుర్తి ప్రాంతానికి అన్యాయం జరగకుండా తెలంగాణ రాష్ట్రవిద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లి నియోజకవర్గ కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంకూరు మల్లేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ల మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

## -అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 7 ప్రభాతవార్త



అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండ లంలక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మాజీ ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ పాతకోటి మంగమ్మసైదులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయం అనేది గ్రామానికి దేవా లయం లాంటిందని, గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వేదికగా నివా లన్నారు.గ్రామాలాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, ఎంపిడిఓ శేషగిరిశర్మ, డిఈఈ వెంకటేశ్వర్‌రావు, ఎంపిఓ మాతంగి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,పొదిల శ్రీనివాస్, ఎఇ విజయలక్ష్మి, ఎఇఇ వరలక్ష్మి,మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్,పంచాయతీకార్యదర్శి టంగుటూరి శ్రీనివాస్, నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, సజ్జల రవీందర్‌రెడ్డి, గుండు నరేందర్‌గౌడ్, ఇజ్రాయిల్, పాతకోటి సుధాకర్, బొడ్డు నరేష్‌యాదవ్, నాగరాజు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు కె.అనూష, వై.గీత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహా చండీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త



నేరేడుచర్లలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా సాంప్రదాయసిద్ధంగా కొనసాగుతున్నాయి. 5వరోజు సోమవారం శ్రీవిజయదుర్గ ఆలయంలో ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీమహా చండీదేవిగా అలంకరించి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలోఅత్యధిక సంఖ్యలో భక్తులు దరి శ్ంచుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కర్రి వెంకట సూర్యనా రాయణరెడ్డి, సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, కట్ట గణేష్, నారపురాజు రాము, కొణతం రాంరెడ్డి తదితరులు పర్యవేక్షించారు. స్థానిక శ్రీఅన్నపూర్ణ శ్వేశ్వర ఆలయంలో ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీమహా చండీదేవిగా అలం కరించారు. చండీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని అత్యదిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన జర్నలిస్టులు

## - దివంగత నలమాద పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, సివిల్‌సప్లయి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి దివంగత నలమాద పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి హైద్రాబాద్‌లోని కొండాపూర్ నివాసంలో సోమవారం పూలమాలలువేసి హుజూర్‌నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర న్లిస్టులు నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎం.రఫీ, పండ్ల నాగరాజు, దేవిశెట్టి రామ్మూర్తి, నక్క నరేష్, వట్టికూటి మహేష్, జెట్టి తేజస్, ఒగు విశాఖ, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొంతగాని రాజారమేష్, వెంకటరెడ్డి, వెంకటేష్, మధు, నరేష్, తండు వెంకన్న, లక్ష్మణ్, భావన, ఆదినారాయణ,రమేష్, సందీప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకోని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విబేధాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భంరోసా, నమ్మకం కలిగించాలని . ఎవరైనా చట్ట వ్యతి రేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవ హరించాలని అన్నారు. బాధితుల యొ క్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొంద ుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు చేసేవిగా ఉండాలి

### రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





ఫోటో రైటప్: దేవరకొండ 1,2,3

*దేవరకొండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:* వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో సాయి శివ ఫంక్షన్‌హాల్ స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన దేవరకొండ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటి రైతులకు మేలు చేయడమే ధ్యేయంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, దేవరకొండ ప్రాంతంతోపాటు, నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడమే కాకుండా, అన్ని గ్రామాలకు డబుల్ రోడ్డు వేయాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. దేవరకొండ, మునుగోడు, నకిరేకల్, నాగార్జునసాగర్ నియోజకవర్గాలతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను సస్య శ్యామలం చేసేందుకు 2005 నుండి ఎస్ఎల్‌బిసి సొరంగం ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. 40 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తికాగా, ఇంకా 9.5 కిలోమీటర్లు మిగిలిందని, గత ప్రభుత్వం ఎస్ఎల్‌బిసి పనులను పెండింగ్‌లో ఉంచగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పట్టుబట్టి నిధులు కేటాయించి ఆమెరికా నుండి మిషన్ రెపేరికి మార్గం సుగమం చేయడమే కాకుండా నవంబర్, డిసెంబర్‌లో రెండు మిషన్ల ద్వారా పనులు ప్రారంభించి 30నెలల్లో పూర్తి చేసి సాగునీరు అందిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం 18వేల మంది రైతులకు రెండు లక్షల రుణాలను మాఫీ చేసిందని, రెండు లక్షల పైన రుణాలు ఉన్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని ఆయన చెప్పారు. వారంలో అన్ని నియోజకవర్గాలలో, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ఇవ్వనున్నామని, రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు కట్టించనున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద నెలకు రూ.200కోట్లు ఖర్చు చేస్తున్నామని, రూ. 500లకే ఎల్‌పిజి కనెక్షన్ ఇస్తున్నామని, పదినెలల్లో 60వేల ఉద్యోగాలు ఇచ్చామని, మాల్ వద్ద స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి వర్గాల విద్యార్థు లకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్లు నిర్మిస్తామన్నారు. 8నెలల్లో వీటిని పూర్తి చేయబోతున్నామని తెలిపారు. మూసి వల్ల రోగాల పాలవుతున్న ప్రజలను రక్షించేందుకు తమ ప్రభుత్వం మూసి ప్రక్షాళనకు నడుం భిగించిందని, ఇందులో భాగంగానే మూసిలో ఇల్లు కూలిపోయిన బాధితులకు ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి ఆర్ఆర్‌బి రహదారులు వేస్తామని అందులో భాగంగానే నల్లగొండ జిల్లాకు ఆర్అండ్‌బి ద్వారా రూ. 516కోట్లు కేటాయించామని తెలిపారు. మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి బిటి రోడ్లు వేస్తామని, మాల్, మర్రిగూడకు కింద నుండి రూ. 30వేలలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్న మంత్రి గుర్తు చేశారు. సమావేశానికి అధ్యక్షతన వహించిన స్థానిక శాసన సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించడమే తమ ధ్యేయం అన్నారు. అన్ని రహదారులను పూర్తిచేయాలని, అంగడిపల్లి పిఏపల్లి రహదారికి లైనింగ్ చేసి రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వమని, అన్ని విషయాలలో తాము రైతులకు న్యాయం చేస్తామని నూతనంగా ఎంపికైన వ్యవసాయ మార్కెట్ కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఎంపికైన జమున మాధవరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటి చైర్మన్‌గా రైతుల సంక్షేమ కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. మాజీ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్రకార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, జె. శ్రీనివాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సర్వయ్య యాదవ్, తదితరులు మాట్లాడారు. అనంతరం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం చేత జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని చాయాదేవి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జిల్లా డిసిసి బ్యాంకు అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డివో శ్రీనివాసులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయికి వ్యసనంగా మారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దు

-వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి



**నల్లగొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** సిగరేట్, గంజాయి వాడకం వ్యసనంగా మారి, వారి జీవితాలను, వారివారి కుటుంబాలను కూడా నాశనం చేస్తుందని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. నల్లగొండ ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశానుసారం, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి సూచనల మేరకు మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్‌సిటి పూల్ సెంటర్‌లో నల్లగొండ పోలీస్ జిల్లా కళాబృందం సహాయంతో కాలనీ వాసులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనార్థాల గురించి పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు గంజాయి గురించిన ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి తెలియజేయాలని అవసరమైతే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని, రాత్రి సమయంలో బయట చెడు తిరుగుళ్లు తిరగకుండా చూసుకోవాలన్నారు. ఒక వేళ చెడు వ్యసనాలకు అలవాటు పడుతుంటే వారిని తగు పద్దతిలో మందలించి, భావి భారత పౌరులుగా ఎదిగేలా కృషి చేయాలని అని సూచించారు. కార్య క్రమంలో వన్‌టౌన్ ఎస్ఐలు ఉప్పు సురేష్, సైదులు, నల్లగొండ వన్‌టౌన్ సిబ్బంది, జిల్లా కళా బృందం, కౌన్సిలర్లు వట్టిపల్లి శ్రీనివాస్, ఎడ్ల శ్రీను, దండెంపల్లి సత్తయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఇజ్రాయిల్ పాలస్తీనా గాజాపై చేస్తున్న మారణకాండను వెంటనే ఆపాలి

-మరణకాండాను ఆపేందుకు భారత ప్రభుత్వం చొరవ చూపాలి

-ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటి సత్యం

-సుభాష్ విగ్రహం వద్ద నిరసన




**నల్లగొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** పాలస్తీనాగ గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మరణకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటి సత్యం తెలిపారు. సోమవారం ఈ దాడులను నిరసిస్తూ నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈ దాడులను ఆపాలని ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలని కోరారు. సామ్రాజ్య వాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధదాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని, ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడుతొందని ఆందోళన వ్యక్తం చేశ్వారు. ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41వేల మంది పాలస్తీయన్లు మరణించారని చెప్పారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిదలయ్యారని, వీరే కాకుండా భవనాలు, పాఠశాలల క్రింద మరో 10వేల మంది సమాధి అయ్యారని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాఫ్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికి ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టిందని, ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించాలని ప్రజలు, ప్రజాతంత్ర వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, ఎల్.శ్రావణ్ కుమార్, పబ్బు వీరస్వామి, బండ శ్రీశైలం, జి.రామచంద్రం, చినపాక లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, మహమ్మద్ సలీం, బి.నరసింహ, గంజి మురళీధర్, ఎన్.రామలింగయ్య, పి.నర్సిరెడ్డి, మురళి, తుమ్మల పద్మ, చాపల శ్రీను, దండెంపల్లి సత్తయ్య, రమేష్, మల్లం మహేష్, అక్బర్, కుంభం కృష్ణారెడ్డి, లెనిన్, నలుపరాజు సైదులు, సుజాత, మన్నం భిక్షం, బొల్లు రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ డైరక్టర్‌కు సన్మానం



**చిట్యాల, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్‌గా నియమితులైన రామన్నపేటకు చెందిన కర్నాటి లింగస్వామిని చిట్యాల మున్సిపాలిటీకి చెందిన బేడబుడగ జంగాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సల్లరాజు, కళ్లెం పరశురాములు, సల్ల నరేష్, సల్ల నవీన్, సల్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సాజిద్‌ను పరామర్శించిన నాయకులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త*

పట్టణ కేంద్రానికి చెందిన మహమ్మద్ సాజిద్ భార్య సోమవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సంతాపం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం

*కేతేపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*




సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 2 ఇప్పలగూడెం మరియు కొత్తపేట నుండి దసరా పండుత సందర్భంగా లైట్లు వేయించమని 2 దరఖాస్తులు వచ్చినవని ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు తెలిపారు.

# పారదర్శకంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి: జడ్‌పి సిఈఓ




**వేములపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో పారదర్శకంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాలని జడ్‌పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుండితమ సమస్యలను విన్నవించేందుకు ప్రజావాణికి వచ్చిన పౌరుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ దరఖాస్తులను స్వీకరించి వాటి వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తమవంతు కృషి చేయాలన్నారు. జిల్లాలో 6 నియోజకవర్గాల్లో అరు గ్రామాల్లో, అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని ఒక వార్డులో పైలేట్ ప్రాజెక్ట్ కింద తీసుకొని డిజిటల్ సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను సక్రమంగా తీసుకొని అన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండి స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూమండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. దసరా పండుగ వేడుకలు సమీపిస్తున్నందున వీధుల్లో పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. మండలంలో 12 గ్రామ ఎ వార్డుల్లో మొత్తం 20,471 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు-9,923, మహిళలు-10,548మంది ఉ . ఈ కార్యక్రమంలో ఎంపిడిఓశారదాదేవి, ఎంఇఓ లక్ష్మణ్‌నాయక్, డిప్యూటీ తహశీల్దార్ కోటేశ్వరి, అయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి



**మిర్యాలగూడ, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సన్నరకం ధాన్యం కొనుగోలు నిమిత్తం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాల నిమిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో వ్యవసాయ, ఐకెపి, పాక్స్ అధికారులతో నిర్వహించిన సంయ మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్‌తో కలిసి మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి అదేశాల మేరకు వానాకాలంసీజన్లో రైతులు పండించిన సన్నరకం ధాన్యాలను కొనుగోలు కొరకు ఐకెపి, పాక్స్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ మద్దతుతో పాటు క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తున్నందున సన్నదొడ్డు రకం ధాన్యాలు వేర్వేరుగా కొనుగోలు చేయాలన్నారు. మండలంలోని అవంతీపురం-2,తుంగపాడ్-, రాయిని పాలెం, తడకమళ్ల, కాల్వపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్లువాటిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అందుకొరకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ విధివిధానాలు తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎ కృష్ణమూర్తి, ఏఈవోలు షఫీ, రమేశ్‌నాయక్,హిమబిందు, సిసిలు పిచ్చమ్మ, సీఈఓ తదితరులున్నారు.

# మర్కక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన



**రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

మర్కుకు శ్రీ భావానందస్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా నిసామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగా శ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధరశర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ పూజారి మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, బుడమ సత్యనారాయణ, బిర్రు శ్రీను, నంగునూరు రాజు, నాల్గ శేఖర్, కునూరు భిక్షపతి, సాయి కిరణ్,సోమగాని చంద్రం, రేపాక భాగలక్ష్మి, బిర్రు భాగ్యలక్ష్మి,చామకూర అరుణ,అమృత,శ్రీవాణి మణేమ్మ, మెరుగు ఆనందం,భద్రయ్య,కౌశిక్,భూమిక, కనిష్క, భోగ లత, ఎక్కల దేవి సోమరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిళష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ మహాచండి దేవిగా అమ్మవారి దర్శనం

**రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

రాజాపేట మండలంలోని కొలువుదీరిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహాచండి దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు పులిహోరా నైవేద్య ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అంతకుముందు రోజు రాజాపేటలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల అమ్మవారి దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహదాతలు నారాయణ, కవితలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు అంకతి రాజేశ్వర్, లక్ష్మణ్ మేస్త్రి,గౌటే అరుణ్,శివ, వెంకటేష్, మంచాల ప్రణయ్, సీతాలక్ష్మి నారాయణ, పంది రాజు, చిన్నం గోవర్ధన్,పి. రాజ్‌కుమార్, ఇమ్మడి శ్రీను, ప్రశాంత్,వి.కనకయ్య, గౌటే శ్రీను, గుర్రం శ్రవణ్,గౌటే కృష్ణ, బడే భారత్, గౌటే బాలరాజు, బండ దత్తు, ఉడతల బాలరాజు అన్నదాతలను అభినందించారు.






# మహా రుద్రాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ

**నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్‌లోని ఎన్‌ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 27న లోక కల్యాణార్థం 8 అడుగుల మట్టి శివలింగానికి నిర్వహించే మహా రుద్రాభిషేకాన్ని విజయవంతం చేయాలని నేరేడుచర్లలో సోమవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాగ సాధువుల ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం, మహా భస్మాభిషేకం,లక్ష రుద్రాక్షల అభిషేకం, మంత్ర పుష్పము, నీరాజనాలు, జలాభిషేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఓరుగంటి నాగేశ్వరరావు, కీత సుధాకర్, ఎడ్ల విజయ్, బెల్లంకొండ అమర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామమోహన్‌రావు, పాల్వాయి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాశెట్టి సైదయ్య, సుదాకర్, సోమప్ప ఆలయ కమిటి చిత్తనూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాచిరెడ్డిపల్లెలో అన్నదానం

**నాగారం 07 ప్రభాతవార్త**



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం జక్కుల పుల్లయ్య మౌనిక దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శీల వీరమల్లు, భద్రయ్య, కృష్ణమూర్తి, స్వామి, రవిందర్, శ్రీనివాస్, అజయ్, మహేందర్, మున్నా, శివ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

**మిర్యాలగూడ, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



అలయం అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని వాడపల్లి మీనాక్షి అగస్తేశ్వరస్వామి దేవాలయం అధ్యక్షులు కొందూటి సిద్దయ్య అన్నారు. సోమవారంమిర్యాలగూడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శరత్‌బాబు, జయలక్ష్మిలు అందించిన రూ.5లక్షలు దాతృత్వంతో నిర్మించిన అన్నదానం షెడ్‌ని ఈఓ జ్యోతితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఎంతో పురాతన అలయంలో భక్తులకు పూర్తిగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజశాస్త్రి, కరటూరి రామచంద్రయ్య, ప్రసాద్ బొప్పన, రామకోటేశ్వర్‌రావు, జయశంకర్, థర్మల్‌ప్లాంట్ ఎస్సీ జీవన్‌కుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవికి వెండి పాదాలు సమర్పణ

## ఆలయ అర్చకుడికి అందించిన దంపతులు

పెన్‌పహాడ్,7అక్టోబర్,(ప్రభాతవార్త:

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కెసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు పురోహితులు ఇటువంటి సత్యనారాయణ శర్మ చేతులమీదుగా నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హైద్రాబాద్ వాస్తవ్యులు తాటికొండ లచ్చిరెడ్డి పద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకుని 20 వేల రూపాయలు విలువ చేసే వెండి పాదాలను ఆలయ అర్చకుడు సత్యనారాయణ శర్మకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దాతలు వారియొక్క మొక్కులు చెల్లించుకోవడం అభినందనీయమన్నారు. భక్తులు అందరూ అ



మ్మవారి ఆశీస్సులను అందుకొని సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కాగా అమ్మవారు ఐదవరోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి శోభ రంగారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు నల్లపు వెంకటేశ్వర్లు, మాలధారణ చేసిన స్వాములు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

పెన్‌పహాడ్,7అక్టోబర్,(ప్రభాతవార్త:



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వరోజు సోమవారం దుర్గామాత నవరాత్రి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దూపహాడ్ గ్రామంలో దుర్గాభవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహానికి పురోహితులు ఇరువంటి నరేందర్ శర్మ చేత పిన్నని సైదులు విజయ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు , పాల్గొన్నారు.

# మహాన్నప్రసాద వితరణ కార్యక్రమం మహాచండీ అవతారంలో భక్తులకు

## దర్శనమిచ్చిన కనక దుర్గాదేవి

## నేడు కుంకుమార్చన కార్యక్రమం

పెన్‌పహాడ్,7అక్టోబర్,(ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మీ సేవ వద్ద యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపం వద్ద సోమవారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఇరువంటి విజయ కృష్ణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అమ్మవారు శ్రీ మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్‌హాల్ అధినేత సురుగు నాగశంకర్ ధర్మపత్ని అనిత వారి కుమార్తె ,కుమారుడు సహస్ర, యశ్వంత్ ,అదేవిదంగా అన్నప్రసాద వితరణ దాత తండ శివ ధర్మపత్ని స్పందన, వారి తల్లిదండ్రులు తండ నాగమ్మ, లేటు. వెంకన్నలకు ,దాతలకు కృతజ్ఞతలకు తెలుపుతున్నామన్నారు. నేడు అమ్మవారి మండపం వద్ద విశేష కుంకుమ పూజ ఉదయం నిర్వహిస్తున్నట్లు మహిళా భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మెంతబోయిన మల్లేష్, ముండ్ల గోపి, గుండెబోయిన గణేష్, గుండెబోయిన సంతోష్, గుండెబోయిన మల్లయ్య, మున్న రవి, మున్న కొమ్ములయ్య, మెంతపోయిన లోకేష్, వెన్న ప్రదీప్, జేర్పుల సైదా, చిత్రం రాజు, దిడ్డి వరుణ్, మామిడి నాగవీర, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మోతె,7అక్టోబర్,(ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన వడ్లను కొనేందుకు త్వరగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సంఘమిత్ర అన్నారు. మండలంలో ఉన్న ఐకెపి, పిఎస్‌సిఎస్‌సి మ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సోమవారం మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ సీజన్ నుంచే సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని ,సన్నరకం ,దొడ్డురకం వరి ధాన్యం సేకరణ కేంద్రాలు వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగినంత మంది సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తహసీల్దార్ సూచించారు. తాగు నీరు, టెంట్ ,విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఏఈవోలు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆంజనేయులు, ఏవో అరుణ, ఏపిఎం వెంకయ్య ,సిఈవోలు అనంతరెడ్డి, ఏపేందర్, ఏఈవోలు ,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## -మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

గుండాల ప్రభాతవార్త:



పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇటీవల యాక్సిడెంట్‌లో చనిపోయిన గవ్వల ఐలయ్యకు బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కింద కుటుంబానికి మంజూరైన రూ. 2లక్షల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బండారు సంధ్య శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ గడ్డమీద పాండారి గౌడ్, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ రామచంద్రు, సుద్దాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపల్లి మౌలాల్, మందుల రాజు, పబ్బ రమేష్, చుక్కల లింగయ్య, గణపురం అన్నపూర్ణ, పార్టీ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# విప్లవ ఉద్యమ శిఖరం అరుణోదయ నాగన్న

మోతె,7అక్టోబర్,(ప్రభాతవార్త:



విప్లవ ఉద్యమ చరిత్రలో అరుణోదయ నాగన్న ఒక శిఖరం అని , ఆయన పాటలు అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేశాయని మండల కాంగ్రెస్ నాయకుడు పులి ఈదయ గౌడ్ అన్నారు. సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ అవార్డు అందుకుంటున్న సందర్భంగా ఈ నెల 19 జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ ఎల్. కృష్ణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించిన

## మాజి ఎంపిటిసి

నూతనకల్,7అక్టోబర్,(ప్రభాతవార్త:



మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన బొల్లెపల్లి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని సోమవారం మండల కేంద్రానికి చెందిన మాజి ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు మహేష్, మాజి సర్పంచ్ బొల్లేపల్లి అశోక్, ఒరిగాల వీరస్వామి, కుటుంబ సభ్యులు బొల్లేపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాచండీ అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత

నూతనకల్,7అక్టోబర్,(ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీమాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద సోమవారం కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన ముత్యం ప్రసాద్ సునీత దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు 5వ రోజు శ్రీ మహాచండీ అవతారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారగాని రమేష్, బత్తిని మనోజ్, బొడ్డుపల్లి ఉదయ్, కాముని కిరణ్‌కుమార్, లింగన్న, మహేందర్, పండు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి నూతన ఎమ్మార్వోగా మహేందర్ రెడ్డి నియామకం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి నూతన ఎమ్మార్వోగా మహేందర్ రెడ్డి నియామకం చేయడం జరిగింది. గత ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి భువనగిరికి బదిలీ చేయడం జరిగింది.

# గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలి: ఎమ్మెల్యే



### గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలి: ఎమ్మెల్యే

ఆలేరు ప్రభాతవార్త:

గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండల కేంద్రం సాయి గూడెం గ్రామంఒల స్థానిక ప్రాథమిక పాఠశాలలో నందు రూ.5లక్షలతో బయ్య జ్ఞానేందర్ సహకారంతో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయిగూడెం గ్రామవాసి బయ్య జ్ఞానేందర్ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు ఐలయ్య ఆదేశాల మెరకై తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేయాలని లక్ష్యంతో రూ.5లక్షలతో చిన్న అడవి లాగ ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా ఆధునికరించి లైట్లు వివిధ క్రీడా ప్రాంగణాలను, షటిల్, వాలీబాల్, క్రికెట్ వంటి సామాగ్రిని అందించిన బయ్య జ్ఞానేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. బయ్య జ్ఞానేందర్‌ను ఆదర్శంగా తీసుకుని యువత గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. క్రీడా ప్రాంగణం కోసం రూ.5లక్షల విరాళం ఇచ్చిన బయ్య జ్ఞానేందర్ మాట్లాడుతూ.. తాను జన్మించిన గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో తన తండ్రి బయ్య అంజయ్య స్మారకర్థం పాఠశాల ప్రాంగణాన్ని ఆధునికరించినట్లు తెలిపారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులు యువత ఈ క్రీడా స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. క్రీడా ప్రాంగణ అభివృద్ధికి కృషిచేసిన బయ్య జ్ఞానేందర్‌ను, నెల రోజులలోపే ప్రాంగణాన్ని ఆధునికరించిన గ్రామ యువతను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఆలేరు ఎక్స్ ఎంపీపీ అశోక్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏజాజ్, ఆలేరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల తిరుపతిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు కవిత, పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి సాయి, గూడెం పాల సెంటర్ అధ్యక్షులు ఊదరి రాములు, మైల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎన్ని చెరువులు నింపారో చర్చలకు సిద్ధమా

-మల్లన్న సాగర్‌కు, బస్వాపూర్ నీళ్లు తెచ్చిన ఘనత మాజీ సీఎందే

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలోని 99 శాతం గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడుతూ.. గంధమల్ల చెరువు నిండితే కేవలం ఒక్క గౌరాయిపల్లి ఊరు చెరువు మాత్రమే నిండుతుందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గంధమల్ల చెరువు నుండి వాగులోకి నీరు రావడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చిన నీరు కాళేశ్వరం నుండి వచ్చిన నీళ్లే అన్నారు. కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. ఆలేరు నియోజకవర్గంలో ఏ చెరువు నింపారో అక్కడికి మేము వస్తామని మీరు రావడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. 2015 సంవత్సరంలో బొందుగుల నుండి కొలనుపాక చెరువులోకి నీళ్లు తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా గోదావరి నీళ్లను 2019లో కూడా చెరువులను నింపడం జరిగిందని, చెరువుల దగ్గరికి వచ్చి పూజలు చేసిన వారు ఇప్పుడు వేరే విధంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. 2019 నుండి 2023 వరకు కొలనుపాక రాఘవపురం చెరువులు అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కాల్వ కాలువ తిరిగి సీఎంతో మంత్రితో మాట్లాడి నీరు ఇవ్వడం రైతులు సంతోష పడడం మర్చిపోయారా అని గుర్తు చేశారు. కాళేశ్వరం నుండి మల్లన్న సాగర్ అక్కడి నుండి బస్వాపురం నీళ్లు వెళ్లడం కేసీఆర్ పుణ్యమే అని అన్నారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు వారికి క్షమాపణ చెప్పాలన్నారు. మంత్రి, ఎమ్మెల్యేల ప్రస్తావన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ తీయలేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి నీ నీళ్ల కేసీఆర్ ఇవ్వలేదా కాళేశ్వరం నీళ్లు కావా అని గుర్తు చేయడం జరిగిందని, అందుకు అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యేలపై మాట్లాడడం సరైన పద్ధతి కాదని గుర్తు చేశారు. గంధమల్లకు కాలినడకన ఎవ్వరు వస్తారో మాతోని రావాలని చెప్పారు. మరోకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, కందుల శంకర్, కోటగిరి పండరి, మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, కౌన్సిలర్ బేతి రాములు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జిల్లా నాయకులు కొలుపుల హరినాథ్, జూకంటి ఉప్పలయ్య, జింకల భరత్, ఉప్పలయ్య, టీంకు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలి

-ప్రైవేటు గోడౌన్లకు లబ్ధి చేకూర్చే విధానాన్ని రద్దు చేయాలి

-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా, వినతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




భువనగిరి పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డుకు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్యూర్మెంట్ బియ్యాన్ని యధావిధిగా మార్కెట్ యార్డ్‌కు వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హమాలీ కార్మికుల సంఘం డిమాండ్ చేశారు. సోమవారం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్‌లు మాట్లాడుతూ.. కరోనా నుండి మార్కెట్ యార్డ్‌లో వద్ద కొనుగోలు నిలిపివేశారని, ఇప్పుడు బియ్యం కూడా రాకుండా చేస్తున్నారని, మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రైవేట్ గోడౌన్లకు లబ్ధి చేకూరే విధంగా భువనగిరి మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే భువనగిరి కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో బియ్యం దిగుమతి చేయుటకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ సంఘం నాయకులు వల్లస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, అందె మల్లేష్, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహా, కృష్ణ, జగన్, వెంకటేష్, లింగస్వామి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# కుర్రారం ట్రాక్టర్లకు ఇసుక అనుమతి నిరాకరణ

రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ల యజమానులు ఇసుక రవాణా అనుమతి కోసం రాజాపేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లగా నిరాకరించినట్లు తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులు తెలిపారు. ఇటీవల ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణా అనుమతి తీసుకున్న నాలుగు ట్రాక్టర్ల యజమానులు ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుక రవాణా చేసి డంపు చేసిన విషయం జిల్లా కలెక్టర్ వరకు వెళ్లడంతో రెవెన్యూ అధికారులకు పెద్ద తలనొప్పిగా మారడంతో కుర్రారం గ్రామ ట్రాక్టర్లకు ఇసుక అనుమతి ఇవ్వబోమని వారు నిర్ణయించుకున్నారు.

# మహా చండీగా భక్తులకు దర్శనం

ప్రభాతవార్త బొమ్మలరామరం:



దేవి శరన్నవరాత్రులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గత 22 సంవత్సరాలుగా అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమాన్ని కట్టా శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా అమ్మవారు మహా చండీగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం దుర్గాష్టమి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రతిరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. సోమవారం అన్నదాన కుక్కదువ గణేష్, జూపల్లి సత్యనారాయణ దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, శివా యువజన సంఘం అధ్యక్షుడు గుండోజు కృష్ణచారి, రాంపల్లి దామోదర్ గౌడ్, జూపల్లి మహేష్, సాదుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

-ఎంపీడీవో ఇందిర

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎంపీడీవో ఇందిరా అన్నారు. బతుకమ్మ పండుగను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ మహిళా ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి తమ తోటి ఉద్యోగులతో ఆడి పాడి తెలంగాణ సాంప్రదాయాన్ని ఘనంగా చాటారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ యశోద, ఏపీఓ అరుణ కుమారి, టీఏలు స్వామి, చంద్రమోహన్, మంగ, సీఓలు అలువేలు మంగ, సిద్ది మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమహా చండీదేవి అలంకారంతో పూజలు అందుకున్న దుర్గాదేవి

**మేళ్లచెరువు అక్టోబర్ 7 ప్రభాతవార్త**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం లో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం దసరా నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీమహా చండీదేవి అలంకారంతో శ్రీదుర్గాదేవి అమ్మవారు విశేష పూజలందుకున్నారు. సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ



మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రరాజగోపాలం, స్వర్ణ యాజి వెంకట నారాయణ, వాసుదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహా చండీ అవతారంలో కనకదుర్గ దేవికి పూజలు

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు 5వరోజు సోమవారం అమ్మవారు శ్రీమహా చండీదేవి అలంకరణలో సింహ వాహనంపై కొలువుదీరి దర్శనమిచ్చారు. మాతృదేవత అనుగ్రహంతో లక్ష్మీదేవి, పార్వతిదేవి, సరస్వతిదేవి కలిసి చండీ రూపాన్ని ధరించి రాక్షసులను సంహరించిన త్రిశక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని ఈరోజు దర్శించుకుని ప్రార్థిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు అన్నారు. పూజలు చేసిన భక్తులకు విద్యా కీర్తి సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారని తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయంలో ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు,విశేష హారతులు, వేద పారాయణంలు కల్వకొలను పురుషోత్తంశర్మ, ఫల్గుణశర్మలచే నిరవ్వహించారు. శ్రీఅన్నమయ్య భజన మండలి బృంద సభ్యులు చప్పిడి భిక్షం, ఆకుల రాము, రజిని, దామెర అనంతలక్ష్మి, వెన్న పద్మ, కొట్టు శ్రావణి, ఉప్పల బద్రీనాధ్‌లు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకునాన్నయి. గుడి సేవా కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కనకదుర్గ సేవా సమాజం సభ్యులు బాచిమంచి కొండయ్య, కొట్టు రాము, గజ్జి ప్రభాకర్ విజయలక్ష్మి దంపతులు, ఎంఎస్ఎన్.రాజు, ఏలూరి రాంబాబు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# 27న మహా రుద్రాభిషేకం విజయవంతం చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో మొట్ట మొదటిసారిగా 45 మంది నాగసాధువులచే ఎన్ఎస్పీ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న లోక కళ్యాణార్ధం నిర్వహించనున్న మహారుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని రుద్రాభిషేకం నిర్వాహక కమిటి నాయకులు కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని రైస్ మిల్లు డ్రైవర్లు, పట్టణ ప్రముఖులు మహా రుద్రాభిషేకం కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటి సభ్యులు ఒరుగంటి నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్‌గౌడ్, యడ్ల విజయ్, కీతా సుధాకర్, చలవాది సైదులు, పచ్చిపాల ఉపేందర్, శీలం శ్రీను, పర్వతాలు,



బెల్లంకొండ గురవయ్య, సిహెచ్.రాము, సోమప్ప దేవాలయం చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, మాశెట్టి మోహన్‌లు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త**

దుర్గమ్మ ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేవి నవరాత్రుల సంబరాల్లో భాగంగా సోమవారం స్థానిక 5వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహ మండపంలో 5వరోజు అమ్మవారిని చండీ అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అనంతరం నిర్వహణ కమిటి నాయకులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్‌ను శాలువాతో నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులు ఘనంగా సనామ్మనించారు. ఈ కార్య క్రమంలో సెగ్యం శ్రీను, శ్రీనివాసరెడ్డి, చిరుమామిళ్ల సుధీర్, షేక్ అనీఫ్, పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలపరిదిలోని బూరుగడ్డ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో ఆలయ అధ్యక్షులు బత్తిని వెంకన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగాపండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ ఎరగాని గురవయ్య, బెల్లంకొండ గురవయ్య, ఎరగాని సైదులు, చింతకాయల రాము, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్లచెరువు అక్టోబర్ 7 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా శ్రీస్వయంభు శివలింగమునకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ దాతలను తిమ్మారెడ్డి సైదిరెడ్డి, అజయ్‌రెడ్డి, శివ కళ్యాణిలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయం కార్యనిర్వహణ అధికారిగా నాగెండ్ల శంభిరెడ్డి

**మేళ్లచెరువు అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన మేళ్లచెరువులో వేంచేసియున్న శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి (శ్రీ రామమందిరం) ఆలయంలో సోమవారం ఆలయ కార్యనిర్వహణ అధికారిగా నాగెండ్ల శంభిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. అనంతగిరి శ్రీరఘునాధ రావులింగేశ్వరస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శంభిరెడ్డి పదోన్నతిపై కార్యనిర్వహణ అధికారిగా ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శంభిరెడ్డి మాట్లాడుతూ ఆలయమును అభివృద్ధి చేసేందుకు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. ఈ కార్య క్రమాల్లో ఈరోజు వరకు ఇంఛార్జ్‌గా ఉన్న కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ నక్క కొండారెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఆలయ అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మతోపాటు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆతీ్మయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిరవ్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూరవ్వవిద్యార్థులు గురువులు తమ అనుభవాలను, పాఠశాలతో తవకు ఉనన్న అనుబందాన్నిగుర్తు చేసుకున్నారు. మిత్రులందరు 16 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, తమ బాల్య జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకు వచ్చాయని తెలిపారు. వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, జహూర్, రాఘవరెడ్డి, శ్రీను, పూర్వవిద్యార్థులు చిలక వీరయ్య, గోపి, మహేష్, రామనాథం, రిహానా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

<u>తుంగతుర్తి 07 ప్రభాతవార్త</u>



పేద ప్రజల సమస్యలపై పోరాడేందుకు ఎర్రజెండా ఎప్పుడు ముందుంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఓరుగంటి అంతయ్య అధ్యక్షతన తుంగతుర్తి సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాసభలో పాల్గొని మాట్లాడారు. కష్టజీవుల కోసం తాడిత పీడిత ప్రజల కోసం ఎల్లవేళలా సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. దేశంలో ఎక్కువ శాతం మంది ప్రజలు పేద మధ్య తరగతి వర్గాలకు చెందినవారుగా ఈరోజు ఉద్యోగ భద్రత పని భద్రత లేకపోవడం చేత ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని ఈరోజు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని ఉపాధి హామీ పథకంలో రోజు కూలి పెంచాలని నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని స్కీం వర్కర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈరోజు జరుగుతున్న ఎన్నికలలో ప్రజలకు డబ్బు మందుతో అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను నెరవేర్చలేని పాలకులకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఈ దేశ సమగ్రతను పెంపొందించాలని కోరుకుంటూ నయా సరళీకరణ ఆర్థిక విధానాలకు కొమ్ము కాస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలని సిపిఎం పార్టీ కోరుకుంటుందని అన్నారు. అనంతరం తుంగతుర్తి సిపిఎం పట్టణ కార్యదర్శిగా ఉప్పుల సోమయ్యను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నూతనకల్ మండలం, తిరుమలగిరి మండల కార్యదర్శులు కందాల శంకర్‌రెడ్డి, ఉప్పలయ్య, నాయకులు తాటి విజయమ్మ, గడ్డం ఎల్లయ్య, సోమయ్య, మల్లయ్య, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

## షాషా ప్రాపర్టీస్ ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ అక్రమ కబ్జాపై రంగంలోకి దిగిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**-సుమారు 200 ఎకరాలు అటవీ, రైతుల భూమి కబ్జా చేశారంటూ ఆరోపణ-పూర్తి నివేదిక వెంటనే సిద్ధం చేయాలంటూ తహశీల్దార్‌కు తీన్మారన మల్లన్న ఆదేశం-పూర్తి విచారణ జరిగే వరకు పనులు నిలిపి వేయాలంటూ ఆదేశం**

<u>రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:</u>



షాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ అక్రమ భూ కబ్జా బాగోతం సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రంగ ప్రవేశంతో బయట పడింది. బాధిత రైతులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను నేరుగా కలిసి తమకు జరిగిన నష్టాన్ని, ఇబ్బందులను విన్నవించుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సోమవారం స్వయంగా బేగంపేట గ్రామానికి వచ్చి 216 సర్వే నెంబర్‌లోని కంపెనీ బాగోతాన్ని పరిశీలించారు. అవసరమైతే కాలినడకన అరగంటకు పైగా కంపెనీ వారు కబ్జా చేసిన స్థలంలో రెవెన్యూ అధికారులు బాధిత రైతులతో కలిసి తిరిగారు. రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో 216 సర్వే షాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీవారు బేగంపేట ప్రజల నుండి సుమారు 140 ఎకరాలు కొనుగోలు చేసి మిగతా రైతులకు ఉన్న 200 ఎకరాలలోనికి రైతులను రానివ్వకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ తాము చెప్పిన ధరకు కంపెనీకి అమ్ముకొని వెళ్లి పోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ దామోదర్‌కి కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో స్వయంగా తీన్మారన మల్లన్న, మండల రెవెన్యూ అధికారులు బేగంపేట గ్రామ ప్రజలు అందరూ కలిసి ఫీల్డ్ ఎంక్వయిరీ సంయుక్తంగా నిర్వహించారు. సుమారు 300 ఎకరాలు కబ్జాకు గురి చేసినారని ఎలాంటి పర్మిషన్ లేకుండా పెద్ద పెద్ద విస్పోటనాలతో గుట్టలను పగలగొడుతున్నారన్నారు. దీనిపై స్పందించిన తీన్మారళ్ మల్లన్న అన్ని పనులను సర్వే జరిగేంత వరకు పనులు ఆపివేయాలని, ప్రభుత్వ భూమి 216/30లో 8 ఎకరాల భూమి ఎలాంటి ఫర్మిషన్ లేకుండా కంపెనీ వారికి ఇష్టం వచ్చిన విధంగా రోడ్డు నిర్మించుకున్నారన్నారు. వెంటనే సర్వేలు చేసి అటవీ శాఖ ప్రభుత్వ భూమి హద్దులు తెలియజేయాలని రైతుల భూములు సర్వే చేసి వెళ్టలకు దారి కూడా మ్యాప్ ద్వారా చూయించి ఇస్తామని తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వచ్చిన తీన్మార్ మల్లన్నను సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం శాలువాతో సత్కరించారు.

## రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన

<u>రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :</u>

రాజాపేట మండల కేంద్రంలోని వివేకానంద, పొట్టిశ్రీరాములు చౌరస్తా వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దేవి నవరాత్రి ఉత్సవాల దుర్గామాత సోమవారం శ్రీ మహాచండి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ పాల్గొనగా అర్చకులు రాజేశ్వర్‌శర్మ వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మండలంలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

<u>రాజాపేట అక్టోబర్ 7,ప్రభాతవార్త :</u>

భారతీయ జనతా పార్టీ రాజాపేట మండలం 98 బూత్‌ల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం కొనసాగించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగింది. సభ్యత్వం చేయడానికి రైతులు,యువకులు ముందుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు, ఓబీసీ మోర్చా నాయకులు చిల్మల్లపల్లి లక్ష్మణ్,దాచేపల్లి శ్రీనివాసులు, దిద్ది సత్యనారాయణ, బేడిద కృష్ణ, సోమగాని అశోక్, పెంట నాగరాజు, పాండవుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## హమాలీలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ అందజేత

<u>తుంగతుర్తి 07 ప్రభాతవార్త</u>



తుంగతుర్తి మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాంలో హమాలీలకు వందనపు వెంకటేశ్వర్లు తన భార్య వందనపు పద్మ జ్ఞాపకార్థం దాహార్తిని తీర్చేందుకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హమాలీలు తమ దహార్తిని తీర్చినందుకు వారిని అభినందించి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, హమాలీ యూనియన్ అధ్యక్షులు ఎల్లయ్య, శ్యాంసుందర్, రమేష్, నరేష్, రాజేష్, అవిలయ్య పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాలను ప్రారంభించాలని కోరుతూ గ్రీవెన్స్ డేలో వినతిపత్రం

<u>నాగార్జునసాగర్ 07 ప్రభాతవార్త</u>



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలో పనులు పూర్తి చేసుకున్న బస్తీ దవాఖానాలను త్వరగా ప్రారంభించాలని కోరుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల కలెక్టర్ పరిపూర్ణకు వినతిపత్రం ఇచ్చిన 5వ వార్డు కౌన్సిలర్ రమేష్‌జీ. కలెక్టర్ తక్షణమే స్పందించి నల్లగొండ డిఎంహెచ్‌ఓ శ్రీనివాస్‌ను పిలిపించి నందికొండ పైలాన్ కాలనీలోని బస్తీ దవాఖానాలను ప్రజలకు అందుబాటులోకి త్వరగా తీసుకరావాలని ఆదేశాలు జారీ చేశారు.

## స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకున్న చిన్ననాటి స్నేహితులు

<u>తుంగతుర్తి 07 ప్రభాతవార్త</u>

తమతో పాటు బాల్యంలో చదువుకున్న స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోని తమ స్నేహం విలువను చాటారు. మండల పరిధిలోని వెలుగుపెల్లి గ్రామంలో 2004-2005 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు షేక్ నబీ పాషా ఇటీవల కాలంలో అకాల మరణం చెందాడు. అతనికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. దీంతో ఆ బాధిత స్నేహితుడి భార్య షేక్ మున్నికి రూ.30,000ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లం లింగయ్య, ప్రభాకర్, అజ్జు, కరుణాకర్, చర్లపెల్లి ఉప్పలయ్య, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### -ముస్లింల మనోభావాలను దెబ్బతీయడం మానుకోవాలి

### -భువనగిరి పట్టణ ముస్లిం జేఏసీ నాయకులు

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*



మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్ గాజీయాబాద్‌కు చెందిన నర్సింహానంద్ అసత్య ప్రచారాలు చేయడం తగదని భువనగిరి పట్టణ ముస్లిం మత పెద్దలు మండిపడ్డారు. సోమవారం పట్టణంలో ముస్లిం నాయకులు, యువతతో కలిసి శాంతియుత ర్యాలీ చేపట్టి పట్టణ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ముఫ్తి అజహార్, మౌలానా తౌసిఫ్, మౌలానా ఫెరోజ్, ముస్లిం జేఏసీ నాయకులు అతహర్ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతిదైవ దూత మహమ్మద్ ప్రవక్త అంటే ముస్లింలకు అత్యంత ప్రేమ అని ప్రవవక్త మొత్తం ప్రపంచ మానవాళి కొరకు శాంతిని బోదించుట కొరకు వచ్చారని, అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యాలు చేసి ముస్లింల మనోభావాలను దెబ్బతీయడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 నుండి 28 వరకు ఉన్న మత స్వేచ్ఛ హొక్కును హరించే విధంగా భారత దేశంలో కొంతమంది కుట్రపన్నారని ఇస్లాంపై, వారి ఆచారాలపై కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏ మతం వారైనా వేరొక మతం వారిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తేవాలని కోరారు. మరొక్క సారి ఎవరైనా ఇస్లాంను కానీ మహమ్మద్ ప్రవక్తను కించపరిచే విధంగా వ్యవహారిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమియాత్ ఉలేమా, తహప్ఫుజే షేరియత్, ముస్లిం పెద్దలు, ముస్లిం జేఏసీ నాయకులు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ చైర్మన్‌కు అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి మదర్ డెయిరీ చైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మోటకొండూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం, మాజీ జెడ్పిటీసీ గంగపురం మల్లేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య అభినందనలు తెలియజేశారు.

# ఆయుధాలు కలిగి ఉన్న కేసులో ఏడేళ్ళ శిక్ష, రూ.500 జరిమానా

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



ఆయుధాలను కలిగి ఉండి వాహనాలు ఆపి వ్యక్తులను బెదిరించి దారిదోపిడి చేస్తూ నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కిన సంఘటన కేసులో భాగంగా సోమవారం ఇద్దరు వ్యక్తులకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.500 జరిమానా విధించారు. వివరాలు ఇలా.. ఖమ్మం జిల్లా, కొత్త పాల్వంచ మండలం వెంగళరావు కాలానికి చెందిన వపాకుల రాంబాబు అలియాస్ ఆజాజ్, గత కొన్ని రోజులుగా ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇతనికి మరొక నిందితుడు వరంగల్ జిల్లా కేసముద్రం మండలం, మొహమ్మద్ పట్నం గ్రామానికి చెందిన పట్టల శ్రీనివాస్, అలియాస్ శ్రీను తోడవడంతో ఇద్దరూ కలిసి ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఆయుధాలు కలిగి ఉండి మోసాలకు పాల్పడుతూ.. డబ్బులు వసూలు చేస్తున్న సంఘటనలో పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. కేసు రుజువు కావడంతో భువనగిరి అదనపు అసిస్టెంట్ స్టేషన్ జడ్జీ ఇద్దరు దోషులుగా నిర్ధారించడంతో ఏడు సంవత్సరాలు కఠినకారాగార శితో పాటు రూ.500 జరిమానా విధించారు

# విస్తృతంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం పల్లెర్ల కూరెళ్ల పుల్లయ్య గూడెం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. నరేంద్ర మోదీ చేసే సంక్షేమ పథాకలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు వివిధ గ్రామ ప్రజలతో చేయించారు. బీజేపీ చేసే సంక్షేమ పథకాలు చూసి గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ఆన్లైన్ సభ్యత్వం తీసుకుంటున్నందుకు, ముందుకు వస్తున్న ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి ఇంద్రారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడిసాగర్, మహిళా మోర్చా జిల్లా నాయకులు గుర్రం చైతన్య, భూత అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, లోడి రవితేజ, అంజయ్య, మచ్చగిరి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

### -మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*




గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిగా ఉన్న వేతనాలు పండుగలోపు చెల్లించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పిన హామీ నేటికి అమలు చేయలేదని విమర్శించారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి చనిపోయిన కార్మిక కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారంతో పాటు ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మండల బిక్షం, గడ్డం ఈశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

మదర్ డైరీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. తుర్కపల్లి మండలం వేల్పుపల్లిన్ల గ్రామానికి చెందిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్ కావడం మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలేరు నియోజకవర్గాన్ని శాస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా

### -ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*గుండాల/ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త:*

సాగు తాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన గుండాల మండలంలో ప్రవహించే పారుపల్లి సుద్దాల గ్రామాల మధ్య బిక్కిరివాగులో జలాభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండాల మండలంలోని ప్రతి చివరి రైతుకు సాగునీరు అందేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో నియోజకవర్గంలోని సాగర్ నీటి సమస్యను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అండదండలతో ఎంతటి సమస్యనైనా ఎదురుకొని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరించి అన్నదాతల కడగండ్లను తూడ్చి వేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆండెం సంజీవరెడ్డి, నాయకులు ధ్యాప కృష్ణారెడ్డి, ఈరసరపు యాదగిరి గౌడ్, జనగామ ఉపేందర్ రెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, లింగాల బిక్షం, ఏలూరి రామ్ రెడ్డి, బండారి వెంకటేశం, ఉట్ల బిక్షం, రాపోలు అశోక్, దంతురి మల్లయ్య, పొన్నగాని నారాయణ, యాస లక్ష్మారెడ్డి, కె.నరేంద్ర గుప్తా, కోమలపెల్లి మధు, ఇమ్మడి దశరథ, అన్నెపర్తి యాదగిరి, పొడిశెట్టి వెంకన్న, బండారి మంజుల తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలంలో గిరిజన మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు కిషన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాము నాయక్, మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు శ్రీను నాయక్, నరేందర్ నాయక్, భూక్య నరేష్ నాయక్, శంకర్ నాయక్, భాస్కర్, సాయికుమార్, భాను, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బ్యాంకు అధికారుల అరెస్టు

## -7మండలాలకు చెందిన 28మంది రైతులను మోసం
## -అమాయక రైతుల వద్ద నుండి దాదాపు రూ.26లక్షలు వసూలు చేసిన నిందితులు
## -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

*నల్లగొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*



నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ రైతులను వ్యాపారస్తులను మభ్యపెడుతూ తక్కువ వడ్డీ రేటుకి రుణాలు ఇప్పిస్తాము అని మోసం చేస్తున్న ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామానికి చెందిన కట్టెబోయిన పరమేష్ (రైతుల దగ్గరికి వెళ్లి రుణాలు ఇప్పిస్తానని చెప్పే వ్యక్తి) మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామానికి చెందిన మమ్ముల జ్యోతి, స్వరూప్, మణి, రాజేష్ (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి) నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన షేక్ నజీర్(రైతుల ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి డాక్యుమెంటరీ తయారు చేసే వ్యక్తి) పరారీలో ఉన్నాడు. మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన కొండా శ్రీను (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి) మిర్యాలగూడ పట్టణంయ బాబూజీ నగర్‌కు చెందిన గోగుల సురేష్, రమేష్ (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించే వ్యక్తి). మిర్యాలగూడ మండలం వీరప్పగూడెం గ్రామానికి చెందిన చిలుముల సైదులు (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించే వ్యక్తి) పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన పల్లెబోయిన నాగరాజు( పరమేష్‌కి బంధువు, పరమేష్‌తో పాటు రైతుల దగ్గరికి రుణాలు ఇప్పించుట కొరకు వెళ్లే వ్యక్తి) నార్కట్‌పల్లి పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన ముప్పిడి సైదులు( రైతుల ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి డాక్యుమెంటరీ తయారు చేసే వ్యక్తి) వీరందరూ జిల్లాలో గత కొంత కాలంగా నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ రైతుల వద్దకు వెళ్లి వారి భూములను తనఖాగా పెట్టుకుని తక్కువ వడ్డీ రేట్లకే బ్యాంకు నుండి ఎక్కువ మొత్తంలో రుణాలు ఇప్పిస్తామని అమాయక రైతులను వలలో వేసుకున్నారు. వారు వివిధ బ్యాంకుల్లో పనిచేస్తున్న అధికారులుగా నటిస్తూ నల్లగొండ జిల్లాలోని పెద్దవూర, తిరుమలగిరి ఎస్, నిడమనూర్, నేరేడుగొమ్ము, దేవరకొండ, పీఏపల్లి మండలాలలోని అమాయక రైతుల నుండి రుణాలు ఇప్పుటకు ముందుగా రైతుల వద్ద నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. హాలియా మండలంలోని ఒక వ్యాపారికి సోషల్ వేల్ఫేర్ నుండి అధిక మొత్తంలో లోన్ ఇప్పిస్తామని నమ్మించారు. ఆయనకు ఇప్పించకుండా ఒక ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్న నిందితులను పెద్దవూర పోలీసులు పట్టుకొని వారి నుండి ప్రస్తుతానిక రూ. 1లక్ష65వేలు రైతుల నుండి తీసుకున్న పట్టాదారు పాసుపుస్తకాలు, డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నిందితులు రైతుల వద్ద నుండి, వ్యాపారస్తుల నుండి వసూలు చేసిన మొత్తం రూ. 25లక్షల7వేల ఈ మొత్తం నగదును కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకొని రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ వీరబాబు సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ పాస్ పుస్తకాల ముఠాపై చర్యలు తీసుకోవాలి

## -పెద్దవూరలో నకిలీ పాస్ పుస్తకాల కలకలం
## - జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన బాధితులు

*నల్లగొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*



పెద్దవూర మండలంలో నకిలీ పాస్ పుస్తకాల ముఠాపై చర్యలు తీసుకోవాలని పెద్దవూర బాధితులు సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. నకిలీ పాస్ బుక్కులను పోలీస్ అధికారులు చేతులో తీసుకొని కళ్లతో చూసిన గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఫేక్ పాస్ పుస్తకాలపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్లు ఆశ్రయిస్తే సంబంధిత వ్యక్తితో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి పరిష్కరించుకోండి అంటూ సలహాలు ఇచ్చారని కలెక్టర్‌కు విన్నవించారు. పెద్దవూర ఎమ్మార్వో నకిలీ పుస్తకాలపై చర్యలు తీసుకోవాలని రిపోర్టు ఇచ్చిన చర్యలు శూన్యమని ప్రజావాణిలో తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు వి.రామచంద్రయ్య మాట్లాడుతూ పెద్దవూర మండలం సంగారం గ్రామంలో ఊరే రామచంద్రయ్య తన వ్యవసాయ సర్వే నెంబర్ 133/4 తొమ్మిది ఎకరాల 20 గుంటలు వ్యవసాయ భూమి ఉన్నది. అందులో 7ఎకరాలు ఇతరులకు విక్రయించడం జరిగింది. పక్కన ఉన్న భూమి యజమాని రామచంద్రయ్య దగ్గర ఎకరం 20గుంటలు కొనుగోలు చేశారు. తన పాస్ బుక్‌లో ఎకరం 20గుంటలకు బదులు, మూడు ఎకరాలు 20గుంటలు చూయిస్తున్నాడు. ఆ భూమి అసలు యజమాని ఆన్‌లైన్‌లో ధరణిలో తన పేరు చూయిస్తుంది. ఇతను నకిలీ పాస్ బుక్‌లో ముద్రించుకొని భూమి నాది అని చెబుతున్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మార్వో పరిశీలించి తగు న్యాయం చేయాలని కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో బాధితులు పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్

## -హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 39 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 20, జిల్లా పంచాయతీ అధికారి 7, డిఈఈ హౌసింగ్ 2, జిల్లా ఎంప్లాయిమెంట్ 2, జిల్లా విద్యా అధికారి 2, చేనేత 2, శిశు సంక్షేమ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల, జిల్లా పరిషత్ కార్యనిర్వాహక, నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సదస్సు కరపత్రం ఆవిష్కరణ

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



సమాచార హక్కు చట్టం-2005 ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదిన హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సదస్సు కరపత్రంను నల్గొండ కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రలు ఆవిష్కరించారు. సోమవారం నల్గొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరపత్రం ఆవిష్కరించి సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 19 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు. 2009లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు పరిరక్షణ సమితి యేటా సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తుందని చెప్పారు. దీనిలో భాగంగా ఈసారి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం సామాన్యుడికి చుట్టం అని అవినీతి అధికారులపై వజ్రాయుధం అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జనవాహిని చేతిలో సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం అని వివరించారు. తమ సంస్థ సమాచార హక్కు పరిరక్షణ సమితి స్థాపించిన నాటి నుంచి సమాచార హక్కుపై గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. 2023 మార్చి 1వ తేది నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి కమిటీలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైనప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. తాము సమాచార హక్కు పరిరక్షణ సమితికి అనుబంధంగా ఎలక్షన్ వాచ్ కమిటీ ఏర్పాటు చేసుకొని అన్ని ఎన్నికలలో జరిగే అక్రమాలు అరికట్టి ఓటింగ్ శాతం పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తూ ప్రజాస్వామ్యం బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పారదర్శక పాలన, జవాబుదారీతనం కోసం కృషి చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ

సమితి నిరంతరం ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు తమను ఆశీర్వదించి ఈ నెల 10వ తేదిన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, సైదులు, మేఖల శ్రీహరి, కాడబోయిన సాయి, మల్లయ్య, శంకర్, రాంబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.